ప్రజా
# రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

పాత్రికేయులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా రిపబ్లిక్
తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు ,
జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి
పాత్రికేయులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts
సంపుటి - 02 సంచిక -181 పేజీలు - 8 వెల - 03/- గురువారం 9 అక్టోబర్ 2025

## రసాయనశాస్త్రంలో ముగ్గురికి నోబెల్

**రాయల్ స్వీడిష్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ వెల్లడి మెటల్-ఆర్గానిక్ ఫ్రేమ్‌వర్క్స్ అభివృద్ధి**



**స్టాక్‌హోం అక్టోబర్ 8 (రిపబ్లిక్ న్యూస్)** రసాయన శాస్త్రంలో విశేష పరిశోధనలు జరిపిన ముగ్గురు శాస్త్రవేత్తలకు నోబెల్ బహుమతి లభించింది. మెటల్-ఆర్గానిక్ ఫ్రేమ్‌వర్క్స్ అభివృద్ధి చేసినందుకుగాను సుసుము కిటాగవా, రిచర్డ్ రాబ్సన్, ఒమర్ ఎం యాఘీలకు ఈ పురస్కారాన్ని అందించనున్నట్టు రాయల్ స్వీడిష్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ వెల్లడించింది.

మిగతా 2లో.

### నేడు సొంత నియోజకవర్గంలో పవన్ కల్యాణ్ పర్యటన...

## మత్స్యకారుల కోసం సముద్రంలో ప్రయాణం

- గురువారం నాడు పిఠాపురం నియోజకవర్గంలో పవన్ పర్యటన
- ఉప్పాడ మత్స్యకారులతో భేటీ, వారి సమస్యలు తెలుసుకోనున్న పవన్
- సముద్ర కాలుష్యంపై స్వయంగా పరిశీలనకు పడవ ప్రయాణం
- మత్స్యకారులను ఉద్దేశించి ఉప్పాడలో ప్రసంగం
- నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన



పిఠాపురం **అక్టోబర్ 8 (రిపబ్లిక్ న్యూస్)** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పిఠాపురం ఎమ్మెల్యే పవన్ కల్యాణ్ తన నియోజకవర్గంలో క్షేత్రస్థాయి పర్యటనకు సిద్ధమయ్యారు. గురువారం (అక్టోబర్ 9) ఆయన పిఠాపురం నియోజకవర్గంలో పర్యటించి,

మిగతా 2లో.




- రూ.1.14 లక్షల కోట్ల పెట్టుబడులకు ఎస్ఐపీబీ ఆమోదం
- వివిధ రంగాల్లో 30కిపైగా ప్రాజెక్టులకు ఆమోదం
- రూ.87,520 కోట్లు పెట్టుబడి పెట్టనున్న రైడెన్ ఇన్ఫోటెక్

# రికార్డు స్థాయిలో పెట్టుబడులు



అమరావతి, **అక్టోబర్ 8 (రిపబ్లిక్ న్యూస్)** ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన సచివాలయంలో నిర్వహించిన 11వ రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక మండలి సమావేశంలో రూ.1.14 లక్షల కోట్ల పెట్టుబడులకు ఆమోదం తెలిపారు. ఐటీ, ఇంధనం, టూరిజం, ఏరోస్పేస్, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాల్లో 30కిపైగా ప్రాజెక్టులకు ఆమోదం లభించింది. వీటి ద్వారా 67 వేల ఉద్యోగాలు వస్తాయని అంచనా. ఎప్పుడూ లేని విధంగా అతిపెద్ద విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులకు ఎస్ఐపీబీ ఆమోదం తెలిపింది.

మిగతా 2లో.



# స్వదేశీని మంత్రాన్ని స్వీకరించండి

### దేశాన్ని బలోపేతం చేయండి: ప్రధాని మోదీ

- నవీ ముంబై అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభించిన ప్రధాని మోదీ
- ప్రతి ఒక్కరూ 'స్వదేశీ' మంత్రాన్ని పాటించాలని ప్రజలకు పిలుపు
- దేశీయ వస్తువుల వాడకంతోనే అభివృద్ధి, ఉద్యోగాల కల్పన సాధ్యమని స్పష్టం
- మహారాష్ట్రలో అఘాడీ ప్రభుత్వం అభివృద్ధి ప్రాజెక్టులను నిలిపివేసిందని ఆరోపణ

2లో.




2లో.

### ఏపీలో ఐదు విశ్వవిద్యాలయాలకు

## వీసీల నియామకం

- ఉత్తర్వులు జారీ చేసిన గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్
- నాగార్జున యూనివర్సిటీ వీసీగా వెంకటసత్యనారాయణరాజు
- తిరుపతి ఎస్వీ యూనివర్సిటీ వీసీగా తాతా నర్సింగరావు
- జేఎన్‌టీయూ, యోగి వేమన, ఆర్కిటెక్చర్ వర్సిటీలకు కూడా
- విద్యా వ్యవస్థ బలోపేతమే లక్ష్యంగా నియామకాలు

### బాణాసంచా తయారీ కేంద్రంలో పేలుడు

# ఆరుగురు దుర్మరణం

- పలువురికి గాయాలు..ఆస్పత్రికి తరలింపు
- ఘటనపై సిఎం చంద్రబాబు దిగ్భ్రాంతి
- తక్షణ సహాయక చర్యలకు ఆదేశం

కోనసీమ, **అక్టోబర్ 8 (రిపబ్లిక్ న్యూస్)** డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో భారీ అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. రాయవరంలోని గణపతి గ్రాండ్ బాణసంచా తయారీ కేంద్రంలో భారీ పేలుడు సంభవించింది. దీంతో పెద్ద ఎత్తున మంటలు ఎగసిపడ్డాయి. మంటల్లో చిక్కుకుని ఆరుగురు సజీవ దహనమయ్యారు. మరికొందరికి తీవ్ర గాయాలయ్యాయి. తీవ్రంగా గాయపడిన ఇద్దరిని అనపర్తి ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

మిగతా 2లో.



## కల్తీ మద్యంపై వైకాపా దుష్ప్రచారం

### గట్టిగా తిప్పికొట్టాలని మంత్రులకు బాబు ఆదేశం



అమరావతి, **అక్టోబర్ 8 (రిపబ్లిక్ న్యూస్)** ఆంధ్రప్రదేశ్‌లో నకిలీ మద్యం వ్యవహారం కలకలం రేపింది.. అయితే, రాష్ట్రంలో నకిలీ మద్యానికి సంబంధించి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కీలక వ్యాఖ్యలు చేశారు.. పలువురు మంత్రులు, ఉన్నతాధికారులతో సమావేశం నిర్వహించిన సీఎం చంద్రబాబు..

మిగతా 2లో.

### స్థానిక ఎన్నికలపై

## స్టే ఇవ్వని హైకోర్టు

- పిటిషనర్లు, ప్రభుత్వ లాయర్ల మధ్య
- వాడీవేడిగా వాదనలు
- కేసులో 30 ఇంప్లీడ్ పిటిషన్లు దాఖలు





2లో.

# నేడు నోటిఫికేషన్

- స్థానిక ఎన్నికలకుహైకోర్టులో విచారణ ఉన్నప్పటికి ప్రక్రియ మొదలు
- అడ్వకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డితో మంత్రుల మంతనాలు

హైదరాబాద్, **అక్టోబర్ 8 (రిపబ్లిక్ న్యూస్)** తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి గురువారం యథావిధిగా నోటిఫికేషన్ విడుదల కానుంది. రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఉదయం 10.30 గంటలకు నోటిఫికేషన్‌ను విడుదల చేయనుంది. హైకోర్టులో బీసీ రిజర్వేషన్లపై విచారణ నేటికి వాయిదా పడినప్పటికీ, ఎన్నికల

మిగతా 2లో.




## నేడు అనకాపల్లిలో జగన్ పర్యటన

### భారీగా ఏర్పాటు చేస్తున్న వైకాపా శ్రేణులు

విశాఖపట్నం, **అక్టోబర్ 8 (రిపబ్లిక్ న్యూస్)** మాజీ సీఎం వైఎస్ జగన్ అనకాపల్లి జిల్లా పర్యటన ఖరారైంది.. అనకాపల్లి జిల్లా మాకవరపాలెంలో నిర్మాణంలో ఉన్న మెడికల్ కళాశాలను పరిశీలించనున్నారు. తాజాగా జగన్ పర్యటన షెడ్యూల్ విడుదల చేశారు.. బుధవారం ఉదయం 9.20 గంటలకు తాడేపల్లిలోని తన నివాసం నుంచి బయలుదేరుతారు. 9.50 గంటలకు గన్నవరం విమానాశ్రయానికి చేరుకుంటారు..

మిగతా 2లో.



# రికార్డు స్థాయిలో పెట్టుబడులు

**(మొదటి పేజీ తరువాయి)**

రూ.87,520 కోట్లు పెట్టుబడి పెట్టనున్న రైడెన్ ఇన్ఫోటెక్ డేటా సెంటర్‌కు ఆమోదించింది. రైడెన్ ఇన్ఫోటెక్ డేటా సెంటర్ ఏర్పాటును అతి పెద్ద ఘనతగా ఎస్ఐపీబీ భావిస్తోంది. మూడు 3 గంటల పాటు సుదీర్ఘంగా సాగిన ఎస్ఐపీబీ సమావేశంలో ప్రాజెక్టుల వారీగా లోతైన చర్చ జరిగింది. భారీ ప్రాజెక్టులకు ప్రత్యేక అధికారుల నియామకానికి ఈ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. కంపెనీలు త్వరగా గ్రౌండ్ అయ్యేలా ప్రత్యేక అధికారులు బాధ్యత తీసుకోనున్నారు. ఐటీ, ఇంధనం, టూరిజం, ఎరోస్పేస్, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాల్లో 30కిపైగా ప్రాజెక్టులకు ఈ సమావేశంలో ఆమోదం లభించింది. వీటి ద్వారా 67 వేల ఉద్యోగాలు వస్తాయని అంచనా. దేశ చరిత్రలోనే అతిపెద్ద విదేశీ ప్రత్యక్ష పెట్టుబడికి 11వ ఎస్ఐపీబీ ఆమోదం తెలిపింది. రూ.87,520 కోట్లు పెట్టుబడి పెట్టనున్న రైడెన్ ఇన్ఫో టెక్ డేటా సెంటర్‌కు కు ఈ సమావేశంలో ఆమోదం లభించింది. గతంలో ఎప్పుడూ ఈ స్థాయిలో ఎఫ్‌డీఐ రాలేదని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. అతిపెద్ద ఫారిన్ ఇన్వెస్ట్‌మెంట్ సాధించడంపై ఐటీ మంత్రి నారా లోకేష్‌కు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రులు అభినందనలు తెలియజేశారు. 15 నెలల కాలంలో పెట్టుబడుల ప్రయత్నాలు సత్ఫలితాలు ఇస్తున్నాయని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ఇప్పటి వరకు జరిగిన 11 ఎస్ఐపీబీల ద్వారా రూ. 7.07 లక్షల కోట్ల పెట్టుబడులకు ఆమోదం లభించింది. దీని ద్వారా 6.20 లక్షల మందికి ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉంది. 15 నెలల కాలంలో పెట్టుబడుల ప్రయత్నాలు సత్ఫలితాలు ఇస్తున్నాయని చంద్రబాబు అభిప్రాయపడ్డారు. 3గంటల పాటు సాగిన ఈ సమావేశంలో ప్రాజెక్టుల వారీగా లోతైన చర్చ జరిగింది. భారీ ప్రాజెక్టులకు ప్రత్యేక అధికారులను నియమించాలని ప్రభుత్వం నిర్ణయించింది. కంపెనీలు త్వరగా గ్రౌండ్ అయ్యేలా బాధ్యతను ప్రత్యేక అధికారులు తీసుకోనున్నట్లు వెల్లడించింది. ఇప్పటి వరకు జరిగిన ఃూఎఖఃల ద్వారా రూ.7.07 లక్షల కోట్ల పెట్టుబడులకు ఆమోదం లభించింది. 6.20 లక్షల మందికి ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉన్నట్లు సమాచారం.

# ఏపీలో ఐదు విశ్వవిద్యాలయాలకు వీసీల నియామకం

అమరావతి, **అక్టోబర్ 8 (రిపబ్లిక్ న్యూస్)**

రాష్ట్రంలో ఉన్నత విద్యావ్యవస్థను బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఆంధ్రప్రదేశ్‌లోని ఐదు ప్రధాన విశ్వవిద్యాలయాలకు కొత్త ఉపకులపతులను (వైస్ ఛాన్సలర్‌లను) నియమిస్తూ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్రంలోని కీలక యూనివర్సిటీలకు పూర్తిస్థాయి వీసీలను నియమించడంతో పాలన, విద్యా కార్యకలాపాలు వేగవంతం కానున్నాయి. ఈ ఉత్తర్వుల ప్రకారం, గుంటూరులోని ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయానికి వెంకటసత్యనారాయణరాజు సమంతపుడిని, తిరుపతిలోని శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయానికి తాతా నర్సింగరావును వీసీలుగా నియమించారు. అదేవిధంగా, కడపలోని వైఎస్ఆర్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ విశ్వవిద్యాలయానికి బి. జయరామిరెడ్డి, విజయనగరంలోని జేఎన్‌టీయూకు వి. వెంకటసుబ్బారావు, కడప యోగి వేమన విశ్వవిద్యాలయానికి రాజశేఖర్ బెల్లంకొండను వీసీలుగా నియమిస్తూ గవర్నర్ నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్రంలోని ఈ కీలక విశ్వవిద్యాలయాల్లో విద్యా ప్రమాణాలను మెరుగుపరచడం, పరిశోధనలను ప్రోత్సహించడం లక్ష్యంగా ఈ నియామకాలు జరిగినట్లు తెలుస్తోంది. కొత్తగా నియమితులైన వీసీలు తమ అనుభవంతో ఆయా విశ్వవిద్యాలయాల అభివృద్ధికి దోహదపడతారని ప్రభుత్వం ఆశిస్తోంది. ఈ నియామకాలతో వర్సిటీల పాలన, విద్యా కార్యకలాపాలు మరింత మెరుగుపడతాయని విద్యావేత్తలు భావిస్తున్నారు.

# స్వదేశీ మంత్రాన్ని స్వీకరించండి

## దేశాన్ని బలోపేతం చేయండి: ప్రధాని మోదీ

ముంబై, **అక్టోబర్ 8 (రిపబ్లిక్ న్యూస్)**

దేశ ప్రజలు 'స్వదేశీ'ని స్వీకరించి, దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. బుధవారం నవీ ముంబైలో అంతర్జాతీయ విమానాశ్రయం మొదటి దశను ప్రారంభించిన అనంతరం ఆయన ప్రసంగించారు. స్వదేశీ వస్తువుల వాడకం వల్ల దేశంలో అభివృద్ధి వేగవంతం అవ్వడమే కాకుండా, యువతకు మరిన్ని ఉద్యోగావకాశాలు లభిస్తాయని ఆయన అన్నారు.



"ప్రతి ఒక్కరూ గర్వంగా 'స్వదేశీ' అని చెప్పాలి. ఇది ప్రతి పౌరుడికి, మార్కెట్‌కు ఒక మంత్రంలా మారాలి. ప్రజలు దేశీయ వస్తువులను కొనుగోలు చేసి, వాటినే బహుమతులుగా ఇస్తే ఆ డబ్బు తిరిగి మన ఆర్థిక వ్యవస్థకే చేరుతుంది. తద్వారా వృద్ధి, ఉపాధి పెరుగుతాయి" అని ప్రధాని మోదీ వివరించారు. జీఎస్టీ సంస్కరణల వల్ల దేశానికి, ప్రజలకు ఎంతో మేలు జరిగిందని, ఇటీవల ముగిసిన నవరాత్రుల్లో అమ్మకాలు భారీగా జరగడమే ఇందుకు నిదర్శనమని ఆయన పేర్కొన్నారు.

ఈ సందర్భంగా ప్రధాని మోదీ గత యూపీఏ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. 2008 ముంబై ఉగ్రదాడుల తర్వాత పాకిస్థాన్‌పై ఎందుకు దాడి చేయలేదని, ఎవరి ఒత్తిడితో ఆనాటి ప్రభుత్వం ఆ నిర్ణయం తీసుకుందో దేశం తెలుసుకోవాలనుకుంటోందని ప్రశ్నించారు. కాంగ్రెస్ నేతృత్వంలోని యూపీఏ ప్రభుత్వ బలహీన విధానాల వల్లే ఉగ్రవాదులు రెచ్చిపోయారని, దేశ భద్రత బలహీనపడిందని ఆరోపించారు. తమ ప్రభుత్వానికి మాత్రం దేశ భద్రతే అత్యంత ప్రాధాన్యమని, 'ఆపరేషన్ సిందూర్' ద్వారా పాకిస్థాన్‌కు గట్టి సమాధానం ఇచ్చామని గుర్తుచేశారు.

అంతేకాకుండా, మహారాష్ట్రలోని గత మహా వికాస్ అఘాడీ ప్రభుత్వం అనేక అభివృద్ధి ప్రాజెక్టులను నిలిపివేయడం వల్ల దేశానికి తీవ్ర నష్టం వాటిల్లిందని మోదీ విమర్శించారు. నవీ ముంబై విమానాశ్రయం, ఇతర కనెక్టివిటీ ప్రాజెక్టులతో ముంబై నగరం ప్రపంచస్థాయి వృద్ధి కేంద్రంగా మారుతుందని ధీమా వ్యక్తం చేశారు. "ఈ ఎయిర్‌పోర్ట్ 'వికసిత భారత్' సంకల్పానికి ప్రతీక. దీని ద్వారా రైతులు తమ ఉత్పత్తులను యూరప్, గల్ఫ్ దేశాలకు సులభంగా ఎగుమతి చేయవచ్చు. చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు లబ్ధి చేకూరుతుంది" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రధాని మోదీ ముంబై మెట్రో లైన్-3 చివరి దశను కూడా ప్రారంభించారు. దీంతోపాటు 'ముంబై వన్ యాప్', యువతకు ఉపాధి ఆధారిత శిక్షణ అందించే 'ముఖ్యమంత్రి షార్ట్-టర్మ్ ఎంప్లాయబిలిటీ ప్రోగ్రామ్ 'ను కూడా ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రైతులు, ప్రజల కోసం విశేష కృషి చేసిన లోక్‌నేత డీబీ పాటిల్ సేవలను ఆయన స్మరించుకున్నారు.

# కల్తీ మద్యంపై వైకాపా దుష్ప్రచారం

**(మొదటి పేజీ తరువాయి)**

రాష్ట్రం అంతా కల్తీ మద్యం అంటూ ప్రజలను భయపెడుతున్నారు.. ఈ దుష్ప్రచారాన్ని తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు.. అయితే, రాష్ట్రంలో మద్యం మరణాలపై విచారణ చేయాలని ఆదేశించారు.. ఇక, రాజకీయ కుట్రలతో కల్తీ మద్యం అంటూ.. మద్యం మరణాలు అంటూ తప్పుడు ప్రచారం చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.. కాగా, రాష్ట్రంలో కల్తీ మద్యం వ్యవహారం కలకలం రేపగా.. కల్తీ మద్యం కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న టీడీపీ నేతలకు భారీ షాక్ తగిలింది.. జయచంద్రా రెడ్డి, సురేశ్ నాయుడులను టీడీపీ నుంచి సస్పెండ్ చేసిన విషయం విదితమే.. ఇక, అన్నమయ్య జిల్లా మొలకల చెరువు నకిలీ మద్యం వ్యవహారంలో నిందితులపై కఠిన చర్యలకు గతంలోనే సీఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు. నిస్పక్షపాతంగా దర్యాప్తు జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని.. రాష్ట్రంలో నకిలీ మద్యాన్ని ఉపేక్షించే ప్రసక్తే లేదని సీఎం తేల్చి చెప్పారు. ప్రజల ప్రాణాలకు హాని చేసే నకిలీ మద్యం విషయంలో కఠినంగా వ్యవహరిస్తామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు..

# నేడు నోటిఫికేషన్

**(మొదటి పేజీ తరువాయి)**

నోటిఫికేషన్ పక్రియ మాత్రం ఆటంకం లేకుండా ముందుకు సాగనుంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లపై దాఖలైన పిటిషన్లను తెలంగాణ హైకోర్టు ఈరోజు విచారించింది. విచారణ సందర్భంగా సుదీర్ఘ వాదనలు జరిగినప్పటికీ, తదుపరి విచారణను నేటి మధ్యాహ్నం 2.15 గంటలకు వాయిదా వేస్తున్నట్లు హైకోర్టు ప్రకటించింది. దీంతోమరిన్ని వాదనలు వినిపిస్తామని అడ్వకేట్ జనరల్ కోర్టుకు తెలిపారు. అయితే, రేపటి నోటిఫికేషన్ ఇవ్వకుండా చూడాలంటూ పిటిషనర్ తరపు న్యాయవాదులు చేసిన వాదనలను హైకోర్టు పరిగణలోకి తీసుకోలేదు. హైకోర్టులో బీసీ రిజర్వేషన్లపై విచారణ రేపటికి వాయిదా పడిన వెంటనే, అడ్వకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డితో రాష్ట్ర మంత్రులతోపాటు మరికొందరు ముఖ్య నాయకులు సమావేశమయ్యారు. మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి, కొండా సురేఖ, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఎమ్మెల్యే ఈర్లపల్లి శంకర్ సహా ఇతర ముఖ్య నేతలు ఈ భేటీలో పాల్గొన్నారు. హైకోర్టులో జరిగిన సుదీర్ఘ వాదనల తీరుపై చర్చించి, రేపు హైకోర్టులో అనుసరించాల్సిన అంశాలపై అడ్వకేట్ జనరల్‌తో మంత్రులు మంతనాలు జరిపారు. నేడు విడుదల కానున్న నోటిఫికేషన్ తెలంగాణలోని 31 జిల్లాల్లోని 565 మండలాలకు సంబంధించిన స్థానిక సంస్థల ఎన్నికలకు వర్తిస్తుంది. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 5,749 ఎంపీటీసీలు, 565 జడ్పీటీసీలు ఎన్నికలు నిర్వహించనున్నారు. ఎన్నికల కమిషన్ ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలను రెండు విడతల్లో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసింది. రేపు ఆయా జిల్లాల్లోని జిల్లా ఎన్నికల రిటర్నింగ్ అధికారులు స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించిన నోటిఫికేషన్‌ను విడుదల చేయనున్నారు. మొదటి విడతలో ఎంపీటీసీ, జడ్పీటీసీకు ఎన్నికలు జరగనున్నాయి. ఫస్ట్ ఫేస్?లో 2,963 ఎంపీటీసీ స్థానాలకు, 292 జడ్పీటీసీ స్థానాలకు నోటిఫికేషన్ రిలీజ్ కానుంది. ఇందుకు గాను అక్టోబర్ 9వ తేదీ నుంచి నామినేషన్లు దాఖలు చేయొచ్చు. వీటికి అక్టోబర్ 11వ తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుంది. మొదటి విడత జరిగే జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలకు అక్టోబర్ 23వ తేదీన పోలింగ్ జరగనుంది. ఓట్ల లెక్కింపు నవంబర్ 11న జరగనుంది.

# నేడు అనకాపల్లిలో జగన్ పర్యటన

**(మొదటి పేజీ తరువాయి)**

10.15 గంటలకు గన్నవరం విమానాశ్రయం నుంచి బయలుదేరి 11 గంటలకు విశాఖపట్నం విమానాశ్రయానికి చేరుకుంటారు.. 11.30 గంటలకు విశాఖ ఎయిర్ పోర్టు నుంచి బయలుదేరుతారు.. 2 గంటలకు అనకాపల్లి జిల్లా మాకవరపాలెం చేరుకుంటారు.. అక్కడ నిర్మాణంలో ఉన్న మెడికల్ కళాశాలను పరిశీలిస్తారు.. మధ్యాహ్నం 2.45 తిరిగి అక్కడ నుంచి బయలుదేరుతారు.. 04.15 గంటలకు విశాఖపట్నం విమానాశ్రయానికి చేరుకుంటారు.. 04.45 గంటలకు అక్కడ నుంచి బయలుదేరి 6 గంటలకు బెంగుళూరుకు చేరుకుంటారు.. జగన్ మోహన్ రెడ్డి నర్సీపట్నం పర్యటనకు షరతులతో కూడిన అనుమతి లభించింది. రూట్ మార్చి..18 కండీషన్లతో పోలీసులు అనుమతి ఇచ్చారు. పోలీసులు ప్రతిపాదించిన మార్గంలోనే జగన్ పర్యటన నిర్వహించేందుకు వైసీపీ నాయకత్వం అంగీకరించింది. ఈ అంశంపై మాజీ మంత్రి అమర్నాథ్ మాట్లాడారు. జగన్మోహన్ రెడ్డి పర్యటనకు ప్రభుత్వం అడ్డంకులు సృష్టిస్తోందన్నారు. స్టీల్ ప్లాంట్ కార్మికులను జగన్మోహన్ రెడ్డి కలవకుండా చూసేందుకు పోలీసులు రూట్ మార్చారు. భద్రత, టూర్ ఏర్పాట్లపై పోలీసులకు అనేక సార్లు విజ్ఞప్తి చేశాం. ఎయిర్ పోర్టు నుంచి మేం ప్రతిపాదించిన మార్గం కాకుండా ప్రత్యామ్నాయం మార్గంలో అనుమతి ఇస్తున్నట్టు చెప్పారు. జగన్మోహన్ రెడ్డి పర్యటన పర్మిషన్ ఎలా రావాలో.. ఎప్పుడు రావాలో మిమ్మల్ని మేం అడగలేదు. పోలీసులు తాజాగా ఇచ్చిన రూట్ మ్యాప్ ఆధారంగానే పర్యటన కొనసాగుతుంది.. స్టీల్ ఎ÷-లాంట్ కార్మికులు, నిర్వాసితులు మార్గ మధ్యలో జగన్మోహన్ రెడ్డిని కలవచ్చు.. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ, బల్క్ డ్రగ్ పార్క్ సహా అన్ని సమస్యలపైన మా స్టాండ్ క్లియర్ గా ఉందని పేర్కొన్నారు.

# రసాయనశాస్త్రంలో ముగ్గురికి నోబెల్

**(మొదటి పేజీ తరువాయి)**

వీరు కొత్తరకం మాలిక్యూలర్ ఆర్కిటెక్చర్‌ను అభివృద్ధి చేసినట్టు తెలిపింది. గతేడాది కూడా ముగ్గరికి ఈ అవార్డు దక్కింది. ప్రోటీన్లపై విశేష పరిశోధనలు చేసిన డేవిడ్ బేకర్, డెమిస్ హసాబిస్, జాన్ జంపర్‌లు ఈ పురస్కారం అందుకున్నారు. మొత్తంగా 1901-2024 మధ్యకాలంలో 116 సార్లు రసాయన శాస్త్రంలో నోబెల్‌ను ప్రకటించగా ఇప్పటివరకు 195 మంది దీనిని అందుకున్నారు.వీరిలో జాన్ బీ గూడ్‌ఎనఫ్ 97 ఏండ్ల వయసులో కెమిస్ట్రీలో పురస్కారం అందుకున్న వృద్ధుడిగా నిలువగా.. ఫ్రెడెరిక్ జొలియట్ 35ఏండ్ల వయసులో నోబెల్ అందుకున్న అతిపిన్న వయస్కుడిగా నిలిచారు. ఇక ఫ్రెడరిక్ సాంగెర్, బ్యారీ షార్ప్‌లెస్‌లు రసాయన శాస్త్రంలో రెండుసార్లు నోబెల్ అందుకోవడం విశేషం. మరోవైపు సోమవారం (ఈనెల 6న) మొదలైన నోబెల్ పురస్కారాల ప్రకటన అక్టోబర్ 13 వరకు కొనసాగనుంది. తొలుత వైద్యశాస్త్రంలో, మంగళవారం భౌతికశాస్త్రంలో విజేతలను ప్రకటించారు. బుధవారం రసాయనశాస్త్రంలో నోబెల్ గ్రహీతల పేర్లు వెల్లడించారు. గురువారం సాహిత్యం, శుక్రవారం శాంతి బహుమతి, 13న అర్థశాస్త్రంలో ఈ పురస్కారం అందుకోనున్న వారి పేర్లను ప్రకటించనున్నారు. ఆల్‌ఫ్రెడ్ నోబెల్ వర్ధంతి రోజైన డిసెంబర్ 10న విజేతలకు అవార్డులను అందజేస్తారు.

## నేడు సొంత నియోజకవర్గంలో పవన్ కల్యాణ్ పర్యటన...

# మత్స్యకారుల కోసం సముద్రంలో ప్రయాణం

**(మొదటి పేజీ తరువాయి)**

పలు కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. ఈ పర్యటనలో భాగంగా ఉప్పాడ ప్రాంత మత్స్యకారులు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రత్యేకంగా దృష్టి సారించనున్నారు. ముఖ్యంగా, సముద్ర జలాలు కలుషితమవుతున్నాయని వారు చేస్తున్న ఫిర్యాదులను స్వయంగా పరిశీలించేందుకు ఆయన సముద్రంలోకి వెళ్లనుండడం ప్రాధాన్యత సంతరించుకుంది. వివరాల్లోకి వెళితే, ఉప్పాడ ప్రాంత మత్స్యకారులు చాలా కాలంగా సముద్ర కాలుష్యం వల్ల జీవనోపాధి కోల్పోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్య తీవ్రతను ప్రత్యక్షంగా తెలుసుకోవాలని నిర్ణయించుకున్న పవన్ కల్యాణ్, అధికారులతో కలిసి పడవలో సముద్రంలో ప్రయాణించి కాలుష్య ప్రభావిత ప్రాంతాలను పరిశీలించనున్నారు. ఈ పర్యటన ద్వారా మత్స్యకారుల వాదనల్లోని వాస్తవాలను గ్రహించి, తగిన చర్యలు చేపట్టాలని ఆయన భావిస్తున్నారు. సముద్ర పర్యటన అనంతరం, పవన్ కల్యాణ్ ఉప్పాడలో మత్స్యకారులను ఉద్దేశించి ప్రసంగిస్తారు. వారి సమస్యలను విని, ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇవ్వనున్నారు. ఇదే పర్యటనలో భాగంగా పిఠాపురం నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన కూడా చేయనున్నారు.

# బాణాసంచా తయారీ కేంద్రంలో పేలుడు

**(మొదటి పేజీ తరువాయి)**

మిగిలిన వారిని ప్రైవేటు ఆస్పత్రులకు తరలించారు. పేలుడు సంభవించడంతో పెద్ద ఎత్తున మంటలు ఎగసిపడ్డాయి. మంటల్లో చిక్కుకుని ఆరుగురు సజీవ దహనమయ్యారు. మృతుల్లో నలుగురు మహిళలు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. బాణసంచా పరిశ్రమ యజమాని సత్తిబాబు కూడా ఉన్నట్లు సమాచారం. సమాచరం అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ప్రమాదం జరిగిన సమయంలో 40 మంది కార్మికులు అందులో పనిచేస్తున్నారు. భారీ పేలుడు ధాటికి బాణసంచా తయారీ కేంద్రం షెడ్డు గోడ కూలింది. శిథిలాల కింద మరికొందరు ఉండొచ్చని సమాచారం. ఘటనాస్థలిని రామచంద్రపురం ఆర్డీవో అఖిల పరిశీలించారు. ఈ ఘటనపై జిల్లా కలెక్టర్ మహేశ్‌కుమార్ స్పందించారు. వారం క్రితమే బాణసంచా తయారీ కేంద్రాన్ని స్థానిక పోలీసులు, రెవెన్యూ సిబ్బంది పరిశీలించి అన్ని రక్షణ చర్యలు ఉన్నట్లు నివేదిక ఇచ్చినట్లు తెలిపారు. అగ్నిప్రమాద నివారణ పరికరాలను గోదాము యజమానులు సక్రమంగా వినియోగించారా? లేదా? అనే విషయాన్ని పరిశీలిస్తున్నామని చెప్పారు. ప్రమాదానికి గల కారణాలను తెలుసుకుంటు న్నామన్నారు. బాణసంచా పేలుడు ఘటనపై సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. దీనిపై అధికారులతో ఆయన మాట్లాడారు. ప్రమాదంలో పలువురు చనిపోవడంపై సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాదానికి గల కారణాలు, ప్రస్తుత పరిస్థితి, సహాయకచర్యలు, వైద్యసాయంపై వివరాలను అధికారుల నుంచి ఆయన తెలుసుకున్నారు. ఘటనాస్థలికి వెళ్లి సహాయకచర్యల్లో పాల్గొనాలని చంద్రబాబు ఆదేశించారు. మరోవైపు ఈ ఘటనపై హోంమంత్రి అనిత దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. జిల్లా ఎస్పీ, అగ్నిమాపక శాఖ అధికారులతో ఆమె మాట్లాడారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. బాధిత కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకుంటామని మంత్రి తెలిపారు.

# స్థానిక ఎన్నికలపై స్టే ఇవ్వని హైకోర్టు

హైదరాబాద్ **అక్టోబర్ 8 (రిపబ్లిక్ న్యూస్)**

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచుతూ ప్రభుత్వం జారీ చేసిన జీవో 9ని కొట్టివేయాలని కోరుతూ హైకోర్టులో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మూడుచింతలపల్లి మండలం కేశవాపూర్ గ్రామానికి చెందిన బుట్టెంగారి మాధవరెడ్డితో పాటు మరికొందరు పిటిషన్లు దాఖలు చేసిన విషయం తెలిసిందే.

బీసీ రిజర్వేషన్లకు అనుకూలంగా తమ వాదనలు కూడా వినాలంటూ కాంగ్రెస్, సీపీఐ సహా మరి కొందరు బీసీ నాయకులు 30 ఇంప్లీడ్ పిటిషన్లు దాఖలు చేశారు. వీటన్నింటిపై చీఫ్ జస్టిస్ అపరేశ్‌కుమార్ సింగ్, జస్టిస్ జీఎం మోహియుద్దీన్ డివిజన్ బెంచ్ బుధవారం సుదీర్ఘంగా విచారణ జరిపింది. తొలుత పలువురు లాయర్లు ఒకేసారి వాదనలకు సిద్ధమవడంతో హైకోర్టు అసంతృప్తి వ్యక్తం చేసింది. బీసీ రిజర్వేషన్లు సీరియస్ అంశమనీ, తమ సహనాన్ని పరీక్షించొద్దని హితవు చెప్పింది.

**రిజర్వేషన్లు 50 శాతం మించొద్దు**

తర్వాత పిటిషనర్ల తరఫున సీనియర్ లాయర్లు కే వివేక్‌రెడ్డి, బీ మయూర్‌రెడ్డి, జె ప్రభాకర్ తదితరులు వాదనలు ప్రారంభించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు 50 శాతానికి మించరాదన్నారు. బీసీ రిజర్వేషన్లను 25 శాతం నుంచి 42 శాతానికి పెంపు చేయడం రాజ్యాంగ విరుద్ధమన్నారు. డెడికేటెడ్ కమిషన్ చేసిన సిఫార్సులకు అనుగుణంగా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం చట్ట వ్యతిరేకమన్నారు. అశాస్త్రీయ గణాంకాలతో 50 శాతం దాటిన రిజర్వేషన్ల నిర్ణయాన్ని రద్దు చేయాలని కోరారు. రిజర్వేషన్లకు సంబంధించి సుప్రీం కోర్టు మూడు వేర్వేరు కీలక కేసుల్లో వెలువరించిన ఉత్తర్వులకు వ్యతిరేకంగా ప్రభుత్వ చర్యలు ఉన్నాయన్నారు. ఎలాంటి పరిస్థితుల్లోనూ రిజర్వేషన్లు 50 శాతానికి మించకూడదని సుప్రీం కోర్టు చెప్పిందన్నారు. ఇందుకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం చట్టం కూడా చేసిందన్నారు.

# కుప్పం డిపో ఆర్టీసీ అధికారుల బదిలీ

**కుప్పం రూరల్ రిపబ్లిక్ న్యూస్ అక్టోబర్ 8**



కుప్పం డిపో నందు అసిస్టెంట్ మేనేజర్ గా పనిచేస్తున్న యం.దినేష్ పుంగనూరు డిపో ఇన్ ఛార్జ్ డిపో మేనేజర్ గా బదిలీ పై వెళ్ళారు.కుప్పం డిపో గ్యారేజ్ యం.ఎఫ్.గా పనిచేస్తున్న ఎ.ప్రేమ్ కుమార్ పులివెందుల డిపో ఇన్ ఛార్జ్ డిపో మేనేజర్ గా వెళ్ళారు.నెల్లూరు–1డిపో యం.ఎఫ్.గా పనిచేస్తున్న కె.విజయకుమార్ కుప్పం డిపో గ్యారేజ్ యం.ఫ్.గా బాధ్యతలు స్వీకరించారు.వీరిని కుప్పం డిపో నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్(, %NMUA%) కమిటీ ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జోనల్ కమిటీ సభ్యులు జి.రహంతుల్లా, గ్యారేజ్ డిపో అధ్యక్షులు కె.దిలీప్ కుమార్, గ్యారేజ్ వర్కింగ్ ప్రెసిడెంట్ జయశంకర్, గ్యారేజ్ కార్యదర్శి యు.మొగిలీశ్వరయ్య, డిపో అధ్యక్షులు యస్.మునస్వామి, డిపో కార్యదర్శి ఈ.జయపాల్, ఎల్లుస్వామి,యన్.ఆర్.రాజ, యం.చంద్రనాయక్,వైస్.రెడ్డి, మురళీ,శరవణ, బ్రహ్మ మరియు గ్యారేజ్ కమిటీ పాల్గొన్నారు.

# కుప్పం ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచిత రక్తపరీక్షా శిబిరం ప్రారంభం

**కుప్పం, రిపబ్లిక్ న్యూస్ అక్టోబర్ 8:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశీస్సులతో, భవ్య హెల్త్ సర్వీసెస్ ఆధ్వర్యంలో యూనివర్సల్ హెల్త్ స్క్రీనింగ్ కార్యక్రమం భాగంగా 49 రకాల ఉచిత రక్తపరీక్షల శిబిరం కుప్పం ప్రభుత్వ ఆసుపత్రిలో సోమవారం ప్రారంభమైంది. ఈ కార్యక్రమం ద్వారా కుప్పం పట్టణం, పరిసర గ్రామాలకు చెందిన ప్రజలకు పూర్తిస్థాయి ఆరోగ్య సేవలు అందించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రజల ఆరోగ్య సంరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరికీ ఉచిత వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమం చేపట్టినట్లు వారు పేర్కొన్నారు. ప్రారంభ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఆర్టీసీ ఉపాధ్యక్షుడు, కుప్పం నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ పి.ఎస్. మునిరత్నం, పి.కె.ఎం. యూ.డి.ఏ. చైర్మన్ డాక్టర్ సురేష్ బాబు పాల్గొని, జ్యోతి ప్రజ్వలనతో శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడిన వారు గ్రామీణ ప్రజలు ఆరోగ్యంగా ఉండాలన్న సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం పలు వినూత్న కార్యక్రమాలు చేపట్టిందని, అందులో భాగంగా సంజీవిని కార్యక్రమం ద్వారా ఇప్పటికే కుప్పం ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలు అందిస్తున్నామని తెలిపారు. భవ్య హెల్త్ సర్వీసెస్ ప్రతినిధులు మాట్లాడుతూ యూనివర్సల్ హెల్త్ స్క్రీనింగ్



కార్యక్రమం ద్వారా మొత్తం 90 వేల మందికి 49 రకాల ఉచిత రక్త పరీక్షలు నిర్వహించనున్నామని తెలిపారు. ప్రతి గ్రామానికి ప్రత్యేక హెల్త్ మొబైల్ వ్యాన్ వెళ్లి ప్రజల గడప వద్ద సేవలను అందించనున్నట్లు వివరించారు. ఈ శిబిరం ద్వారా మధుమేహం, రక్త పోటు, కిడ్నీ, కాలేయం, గుండె సంబంధిత వ్యాధులు, రక్త హీనత వంటి అనేక సమస్యలను ప్రారంభ దశలోనే గుర్తించి, సమయానికి చికిత్స అందించవచ్చని వైద్యులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, ఏపీఎస్ఆర్టీసీ ఉపాధ్యక్షులు పిఎస్ మునిరత్నం, పి కె ఎం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ డాక్టర్ సురేష్ బాబు, కడపిడి వికాస్ మరమ్మత్ లు విచ్చేసిన కార్యక్రమంలో కుప్పం పురపాలక సంఘం అధ్యక్షులు సెల్వరాజు, వన్నెకుల క్షత్రియ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ వేణు, బెస్తకుల రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్



తీరుమగల్, పట్టణ టిడిపి అధ్యక్షులు కాణిపాకం వెంకటేష్, కుప్పం మండల టిడిపి అధ్యక్షులు రాజగోపాల్, శాంతిపురం మండల టిడిపి అధ్యక్షులు నందిగాం ఉదయ్ కుమార్, గుడుపల్లి మండల టిడిపి అధ్యక్షులు సుబ్రహ్మణ్యం, కడ అడ్వైసరి కమిటీ సభ్యులు రాజ్ కుమార్, సతీష్, ఏఎంసీ చైర్మన్ జి ఎం రాజు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి గోపీనాథ్, బిజెపి నియోజకవర్గ ఇన్చార్జి తులసినాథ్, కుప్పం నియోజకవర్గ జనసేన ఇన్చార్జి నరేష్, 11వ క్లస్టర్ ఇంచార్జి కన్నన్, కౌన్సిలర్లు సోమశేఖర్, సురేష్, టిడిపి కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఉత్తమ స్వచ్ఛ మున్సిపాలిటీగా నందిగామకు రాష్ట్రస్థాయి గౌరవం





**ఎన్టీఆర్ జిల్లా నందిగామ అక్టోబర్ 8 (రిపబ్లిక్ న్యూస్)**నందిగామ రాష్ట్ర స్థాయి "స్వచ్ఛ ఆంధ్ర అవార్డ్స్ – 2025" లో నందిగామ మున్సిపాలిటీకి ఉత్తమ స్వచ్ఛ మున్సిపాలిటీగా గుర్తింపు లభించడం స్థానికంగా గర్వకారణంగా మారింది.ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ చైర్పర్సన్ మండవ కృష్ణకుమారి తో కలిసి, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ మరియు నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ను బుధవారం మర్యాదపూర్వకంగా కలసి, అవార్డును వారి చేతుల మీదుగా అందజేశారు.ఎమ్మెల్యే ఈ సందర్భంగా మాట్లాడుతూ: "నందిగామ మున్సిపాలిటీ రాష్ట్రంలో ఉత్తమ మున్సిపాలిటీగా ఎంపిక కావడం ప్రతి ఒక్కరికి గర్వకారణం. ఇది మన ప్రజల సహకారం, మున్సిపల్ సిబ్బంది శ్రమ మరియు పట్టణ అభివృద్ధి పట్ల ఉన్న కట్టుబాటుకు నిదర్శనం.
ఇదే ఉత్సాహంతో మున్ముందు మరింత పరిశుభ్రత, పచ్చదనం, అభివృద్ధికి నాంది పలికేలా మనమందరం కలిసికట్టుగా పనిచేద్దాం," అని పిలుపునిచ్చారు.మున్సిపల్ కమిషనర్ ఈ విజయాన్ని సాధించడంలో ఎమ్మెల్యే మార్గదర్శకత, ప్రోత్సాహానికి ధన్యవాదాలు తెలిపారు. పట్టణ ప్రజలు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు అందరూ ఆనందాన్ని వ్యక్తపరుస్తున్నారు.

# ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ అకౌంట్స్ కమిటీ సమావేశంలో పాల్గొన్న జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)

**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట అక్టోబర్ 8 (రిపబ్లిక్ న్యూస్)**
తిరుపతి జిల్లా, శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయంలో జరిగిన పబ్లిక్ అకౌంట్స్ కమిటీ (%ూూజ%) సమావేశంలో, జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) పాల్గొన్నారు. ఈ సమావేశాన్ని %ూూజ% చైర్మన్ పులపర్తి రామాంజనేయులు అధ్యక్షతన నిర్వహించారు.

**సమీక్షాంశం :**ఈ సమావేశంలో %Higher Education Sector Audit Outcomes% పై సమీక్ష చేపట్టారు. విద్యా ప్రమాణాల మెరుగుదల, పారదర్శకత, సమర్థత పెంపు దిశగా పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ మాట్లాడుతూ: "%ూూజ% సభ్యులతో కలిసి వెంకటేశ్వర విశ్వవిద్యాలయా నికి రావడం ఎంతో ఆనందంగా ఉంది."




"ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఎడ్యుకేషన్ రంగాన్ని ప్రోత్సహి స్తూ రాష్ట్ర విద్యా విధానాన్ని సమర్థవంతంగా అభివృద్ధి పరచాలనే సంకల్పంతో ముందుకు సాగుతున్నారు.""విద్యా విధానాల్లో మార్పులు



తీసుకువచ్చి, మన విద్యా ప్రమాణాలు అంతర్జాతీయ స్థాయికి చేరేలా చూడాలి. మన విద్యార్థులు విదేశాలకు వెళ్లే అవసరం లేకుండా, విదేశీ విద్యార్థులు మన దేశానికి వచ్చి విద్యాభ్యాసం చేయాలనుకునే స్థాయికి మన విద్యా వ్యవస్థను తీర్చిదిద్దాల్సిన అవసరం ఉంది."

# నందిగామ మున్సిపాలిటీకి "స్వచ్ఛ SLFs ఆంధ్ర మహిళ నందిగామ" అవార్డు

**ఎన్టీఆర్ జిల్లా నందిగామ, అక్టోబర్ 8, (రిపబ్లిక్ న్యూస్)**



స్వచ్ఛ ఆంధ్ర అవార్డ్స్ %–% 2025 లో నందిగామ మున్సిపాలిటీకి రాష్ట్రస్థాయిలో గౌరవనీయమైన గుర్తింపు లభించింది. "స్వచ్ఛ %వాూఖీం% ఆంధ్ర మహిళ నందిగామ" అవార్డును నందిగామ మున్సిపాలిటీ సాధించింది. ఈ అవార్డు ద్వారా పరిశుభ్రత, మహిళా శక్తీకరణ రంగాలలో మున్సిపాలిటీ చూపిన అత్యుత్తమ కృషికి ప్రభుత్వంగా గుర్తింపు లభించింది. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ లోవా రాజ్, మెప్మా %జవీవీ %నిర్మల బుధవారం రోజు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, నందిగామ శాసనసభ సభ్యురాలు తంగిరాల సౌమ్య ను మర్యాదపూర్వకంగా కలుసుకొని, అవార్డును ఆమెకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ: "నందిగామ మున్సిపాలిటీ పరిశుభ్రత మరియు మహిళా అభివృద్ధి రంగాల్లో చూపిన కృషి రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందడం గర్వకారణం. ఇది మున్సిపల్ అధికారులు, సిబ్బంది, మెప్మా బృందం మరియు స్థానిక మహిళా సంఘాల కలిసికట్టుగా చేసిన సమిష్టి కృషికి నిదర్శనం. ఈ విజయాన్ని కొనసాగించు తూ, నందిగామను రాష్ట్రంలో ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దడమే మన లక్ష్యం."ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ మండవ కృష్ణకుమారి, మున్సిపల్ మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జగ్గయ్యపేట అభివృద్ధికి నూతన రహదారుల మంజూరు


## -7.50 కోట్లతో రెండు రహదారులు త్వరలో ప్రారంభం

**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట అక్టోబర్ 8 (రిపబ్లిక్ న్యూస్)**
జగ్గయ్యపేట నియోజకవర్గ అభివృద్ధి బాటలో మరో పెద్ద అడుగు పడింది. రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ ద్వారా ప్రభుత్వం రెండు ప్రధాన రహదారులకు మంజూరు ఇచ్చింది. ఈ రెండు రహదారుల నిర్మాణానికి మొత్తం రూ.7.50 కోట్లు కేటాయించడమయింది.

**మంజూరైన రహదారులు:**

1. జగ్గయ్యపేట %–% షేర్ మహమ్మద్ పేట రోడ్డు
2. చిలకల్లు %–% వేదాద్రి %–% బండిపాలెం %–% కొనకంచి రోడ్డు(జగ్గయ్యపేట %–% వేదాద్రి ప్రధాన రహదారి లోపలి మార్గం)

ఈ మంజూరుకు ప్రధాన కారణం జగ్గయ్యపేట ఎమ్మెల్యే



GOVERNMENT OF ANDHRA PRADESH
ABSTRACT

R&B Department – SHs & MDRs - Administrative sanction for an amount of Rs.400.00 Crores (Rupees Four hundred Crores only) for (108) works of State Highway andRs.600.00 Crores (Rupees six hundred Crores only) for (166) works of Major District Roads (MDR Plan) to make the roads pothole free on a priority basis under SASCI - Accorded - Orders - Issued.

TRANSPORT, ROADS AND BUILDINGS (ROADS-IV) DEPARTMENT

G.O.RT.No.531 Dated:08-10-2025

Read:

From the Engineer-in-Chief (R&B), MDR, Letter No.MDR&SH additional Plan/DCE(R)/ EE(TEC)/ DEE4/ AEE-1/ 2025-26, Dated:26.08.2025.

****

ORDER:

In the reference read above, the Engineer-in-Chief (R&B), MDR, has requested the Govt., to accord administrative sanction for an amount of Rs.1000.00 Crores to make the roads pothole free on priority basis under MDR and SH Plan as detailed below:-

| Sl. No. | Category of the Road | No of works | Length in Km | Amount Rs in Crores |
|---|---|---|---|---|
| 1 | SH Additional Plan Proposals | 108 | 771.95 | 400.00 |
| 2 | MDR Additional Plan Proposals | 166 | 1332.14 | 600.00 |
| | Total | 274 | 2104.09 | 1000.00 |

2. Government after careful examination of the proposal, hereby accord administrative sanction for an amount of Rs.400.00 Crores ( Rupees Four hundred Crores only) for (108) State Highway works under the Head of Account 5054-01-337-11-SH 10-530-531(SH Plan); and Rs.600.00 Crores (Rupees six hundred Crores only) for (166) works of Major District Roads (MDR Plan) under the Head of Account 5054-04-337-11-SH(09)-530-531 to make the roads pothole free on a priority basis and the works shall be included in SASCI. The list of works is appended as Annexures I & II to this order.

శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య నిరంతర కృషి, ప్రభుత్వంతో చేసిన వినతులే అని అధికారులు వెల్లడించారు. ప్రజలకు మెరుగైన రవాణా సదుపాయా లు కల్పించాలన్న లక్ష్యంతో చేసిన ప్రతిపాదనలను ప్రభుత్వం ఆమోదించి నిధులు విడుదల చేసింది.
ఎంపీ స్పందన: "నియోజకవర్గంలోని ప్రతి గ్రామం మన్నికైన రహదారులతో అనుసంధానమవాలని నా లక్ష్యం. ఈ మంజూరు మా ప్రాంత అభివృద్ధికి ఒక నాంది," అని ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య పేర్కొన్నారు. ప్రజలు ఈ నిర్ణయాన్ని సంతోషం తో స్వాగతిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల రవాణా మెరుగుపడు తుందని, వాణిజ్య కార్యకలాపా లకు ఊపొస్తుందని అభిప్రాయపడుతున్నారు.

# విజయవాడ ప్రభుత్వ డెంటల్ కాలేజీలో కాంట్రాక్ట్ ఉద్యోగాలకు దరఖాస్తులు ఆహ్వానం

**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ అక్టోబర్ 8 (రిపబ్లిక్ న్యూస్)**
విజయవాడలోని ప్రభుత్వ డెంటల్ కాలేజ్ అండ్ హాస్పిటల్ లో ఖాళీగా ఉన్న కాంట్రాక్ట్ ఉద్యోగాలను భర్తీ చేయనున్న ట్లు ఆ కాలేజ్ ప్రిన్సిపల్ డా.కె. శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు.
ఈ నియామకాలను జిల్లా ఎంపిక కమిటీ ద్వారా చేపట్టనున్నారు. కింది పోస్టుల కు అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానించబడు తున్నాయి:
**ఖాళీగా ఉన్న పోస్టులు:** డెంటల్ హైజినిస్ట్ – 1 పోస్టుడెంటల్ టెక్నీషియన్ – 1 పోస్టుడెంటల్ మెకానిక్ – 1 పోస్టుదరఖాస్తు ప్రక్రియ 2025 అక్టోబర్ 7వ తేదీ నుండి ప్రారంభమైందిగా, దరఖాస్తుల ను వెబ్‌సైట్ ద్వారా మాత్రమే స్వీకరిస్తున్నామని తెలిపారు. దరఖాస్తులను పంపగల తుది గడువు అక్టోబర్ 13, 2025. అభ్యంతరాల పరిశీలన అనంతరం, అక్టోబర్ 27, 2025 న జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ఎంపిక కమిటీ తుది అభ్యర్థుల జాబితాను విడుదల చేయనుంది.మరిన్ని వివరాలు %ఉ% అర్హతలకు సంబంధించి: అధికారిక వెబ్‌సైట్: **https://gdchvja.in/**

# పేలుడు ఘటనపై మంత్రి లోకేశ్ దిగ్భ్రాంతి

## బాధితులకు అండగా ఉంటామని ప్రకటన

అమరావతి,అక్టోబర్8(ఆర్ఎన్ఎ): కోనసీమ జిల్లాలో బాణసంచా తయారీ పరిశ్రమలో జరిగిన అగ్నిప్రమాదంపై మంత్రి లోకేష్ స్పందించారు. రాయవరంలోని ఓ బాణసంచా తయారీ కేంద్రంలో జరిగిన పేలుడు ఘటనలో ఆరుగురు వ్యక్తులు దుర్మరణం పాలవడం తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందన్నారు. మంటల్లో చిక్కుకుని కార్మికులు సజీవ దహనం కావడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాద ఘటనపై ప్రభుత్వం ఇప్పటికే ఆరా తీసిందని తెలిపారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాల అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నానని అన్నారు. మృతుల కుటుంబ సభ్యులకు మంత్రి లోకేష్ తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కోనసీమ జిల్లాలో బాణసంచా పేలుడు ఘటనపై మంత్రి కందుల దుర్గేష్ దిగ్భ్రాం÷–రతి వ్యక్తం చేశారు. ఘటనలో పలువురు చనిపోవడం బాధాకరమన్నారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. స్థానిక అధికారులతో మాట్లాడి బాధితులకు అందిస్తున్న సహాయ చర్యలను అడిగి తెలుసుకున్నారు మంత్రి. ప్రమాద బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. బాధితులు త్వరగా కోలుకోవాలని ప్రార్థించారు. బాణసంచా తయారీ సమయంలో భద్రతా నిబంధనల అమలుపై దృష్టి పెట్టాలని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని మంత్రి కందుల దుర్గేష్ ఆదేశించారు.

# నందిగామలో "సూపర్ GST - సూపర్ సేవింగ్స్" కార్యక్రమం ఘనంగా

## ప్రధాన అతిథిగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

## హనుమంతు పాలెం గ్రామంలో ప్రజలతో మమేకమైన ప్రజా ప్రతినిధులు

**ఎన్టీఆర్ జిల్లా నందిగామ, అక్టోబర్ 8: (రిపబ్లిక్ న్యూస్)**



నందిగామ పట్టణంలోని హనుమంతు పాలెం గ్రామంలో బుధవారం నాడు "సూపర్ %+ూ –% సూపర్ సేవింగ్స్" అనే ప్రత్యేక కార్యక్రమం ఘనంగా నిర్వహిం చబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య హాజరై, ప్రజలకుప్రభుత్వ ఆదాయ వినియోగంపై విలువైన సందేశం అందించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడు తూ, "ప్రతి రూపాయి ఆదాయాన్ని ప్రజల అవసరాల కోసం వినియోగించాలన్నదే ప్రభుత్వ లక్ష్యం. జీఎస్టీ ద్వారా సమకూరే ఆదాయాన్ని ప్రజా సంక్షేమ కార్యక్రమాలకు మలచడమే ఈ కార్యక్రమం ఉద్దేశ్యం," అని పేర్కొన్నారు.తదుపరి ఆమె గ్రామస్థులతో మమేకమై వారి అభిప్రాయాల ను తెలుసుకున్నారు. గ్రామంలో అభివృద్ధి, మహిళా సాధికారత, యువజన అవకాశాలు వంటి అంశాలపై చర్చ జరిగింది. మహిళా సంఘాల ప్రతినిధులు, యువజన సంఘాలు, రైతులు సహా వందలాది మంది ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ మండవ కృష్ణకుమారి, కూటమి నేతలు, ప్రభుత్వ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల ప్రతినిధులు పాల్గొని, కార్యక్రమా న్ని విజయవంతం చేశారు.

### నందిగామలో కేంద్రీయ విశ్వవిద్యాలయం

# ఏర్పాటుకు భూముల పరిశీలన

## ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ఆధ్వర్యంలో అధికారులు స్థల పరిశీలన



**ఎన్టీఆర్ జిల్లా నందిగామ అక్టోబర్ 8 (రిపబ్లిక్ న్యూస్)**
నందిగామ మండలం రాఘవపురం గ్రామ పరిసర ప్రాంతాల్లో కేంద్రీయ విశ్వవిద్యా లయం ఏర్పాటు కోసం బుధవారం స్థల పరిశీలన జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్ మరియు నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య నేతృత్వం వహించారు. ఆమెతో పాటు మున్సిపల్ చైర్పర్సన్ కృష్ణకుమారి, ఆర్డీవో, ఎమ్మార్వో, మున్సిపల్ కమిషనర్, ఇతర అధికారులు మరియు కూటమి నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ, "ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా విద్యా సంస్థలను విస్తరిస్తోంది. నందిగామలో కేంద్రీయ విశ్వవిద్యాలయం ఏర్పాటు ద్వారా స్థానిక యువతకు ఉన్నత విద్యా అవకాశాలు లభిస్తాయి. ఇది ప్రాంత అభివృద్ధికి దోహదపడుతుంది," అని అన్నారు. అధికారులు పరిశీలనలో భాగంగా విశ్వ విద్యాలయం కోసం అనుకూల మైన భూములను, మౌలిక సదుపాయాలను, పర్యావరణ పరిరక్షణ అంశాలను పరిశీలిం చారు. రాఘవపురం గ్రామం చుట్టుపక్కల ఉన్న భూములు ఈ ప్రాజెక్టుకు అనుకూలమని ప్రాథమిక అంచనా వేశారు. త్వరలోనే నివేదికను సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపించనున్నారు.

# సీఐటీయూ ఎన్టీఆర్ జిల్లా 12వ మహాసభలు

## అక్టోబర్ 12,13 తేదీల్లో ఘనంగా నిర్వహించేందుకు సన్నాహాలు

**ఎన్టీఆర్ జిల్లా కొండపల్లి అక్టోబర్ 8 (రిపబ్లిక్ న్యూస్)**
స్థలం: కొండపల్లి, ఆర్యవైశ్య కళ్యాణ మండపం
సీఐటీయూ (సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్) ఎన్టీఆర్ జిల్లా 12వమహాసభలు ఈ నెల 12, 13 తేదీలలో కొండపల్లిలోని ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో జరగను న్నట్లు సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.సీ.హెచ్. శ్రీనివాస రావు తెలిపారు. ఈ సందర్భంగా మహాసభలకు సంబంధించిన పోస్టర్‌ను సీఐటీయూ కార్యాలయంలో ఆయన ఆవిష్కరించారు.

ఈ సందర్భంలో మాట్లాడిన శ్రీనివాసరావు మాట్లాడుతూ, "ఉద్యోగులూ, కార్మికులూ ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి సీఐటీయూ నిరంతరం పోరాట మార్గాన్ని ఆశ్రయిస్తున్నది. కార్మిక హక్కులు, సంక్షేమం, ప్రభుత్వ రంగ సంస్థల రక్షణ కోసం దేశవ్యాప్తంగా ఐక్య పోరాటాలు సాగిస్తున్నాం," అని అన్నారు.

ఇక కేంద్ర ప్రభుత్వ విధానాలపై ఆయన తీవ్రమైన



విమర్శలు చేశారు. "మూడవసారి కేంద్రం లో అధికారం చేపట్టిన బీజేపీ ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్లను అమలు చేసి కార్మికులను నియంత్రించాలనే ఆలోచనతో ముందుకు సాగుతోంది. అంతేకాదు, ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మివేసే దిశగా వేగంగా కదులుతోంది. విశాఖ ఉక్కు వంటి సంస్థలపై ఉన్న భద్రతా గారంటీ లేకుండా ప్రైవేటీకరణకు దిగుతుంది," అని అన్నారు.

ఇంతటితో ఆగకుండా, రాష్ట్ర ప్రభుత్వంపై కూడా విమర్శలు చేశారు. పని గంటలు పెంచేందు కు చేస్తున్న ప్రయత్నాలు,ప్రత్యేక హోదా విషయంలో కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించడంలో రాష్ట్ర ప్రభుత్వాల వైఖరిని ఆయన తప్పుబట్టారు.

ఈ మహాసభలు విజయవంతం గా నిర్వహించేందుకు సమాజం లోని అన్ని వర్గాలు %–%కార్మికులు, ఉద్యోగులు, సామాజిక సంస్థలు %–% ఆర్థికంగా, హృదయపూర్వకం గా తోడ్పాటు అందించాలని ఆయన కోరారు. అలాగే డిసెంబర్ 31, 2025 నుంచి జనవరి 4, 2026 వరకు విశాఖపట్నంలో జరుగనున్న అఖిల భారత 18వ మహాసభ లకు కూడీ అనుసంధానంగా ఈ మహాసభలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో నందిగామ మండల కార్యదర్శి కె.గోపాల్, మండల అధ్యక్షురా లు సుశీల, కొల్లి సరళ, ఎం. తిరుమలదేవి, దాసవరపు సైదా, బి.లాజర్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# బాబు షూరిటీ, మోసం గ్యారంటీ





**ఎమ్మిగనూరు, అక్టోబర్, 8,(రిపబ్లిక్ న్యూస్):**
గోనెగండ్ల మండలం పెద్దమర్రివీడు గ్రామంలో ఎమ్మిగనూరు నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ శ్రీమతి బుట్టా రేణుక , పార్టీ సీనియర్ నాయకులు బుట్టా శివ నీలకంఠ గార్ల ఆధ్వర్యంలో బాబు షూరిటీ, మోసం గ్యారంటీ, మరియు గ్రామ అనుబంధ కమిటీలు ఏర్పాటు చేయడం జరిగింది. మాజీ ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రతి గ్రామంలో అనుబంధ కమిటీలు చేసి ప్రతి కార్యకర్తను ఒక సైనికులుగా పని చేయాలని ఈ అనుబంధం కమిటీల ముఖ్య ఉద్దేశం

గ్రామ ప్రజలతో మమేకమై వారి సమస్యలను అడిగి తెలుసుకొని ఈ సందర్భంగా ఇంచార్జి మాట్లాడుతూ,నేడు చంద్రబాబు ఇచ్చే ప్రతి హామీ కూడా ఒక షూరిటీ లేని గ్యారంటీ, మోసం గ్యారంటీ అని తీవ్రంగా విమర్శించారు. ప్రజలకు గ్యారంటీల పేరిట మోసం చేస్తున్న టీడీపీ నాయకత్వాన్ని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని, రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక రైతులు చాలా నష్టపోతున్నారని, వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వంలో నష్టపోయిన రైతులకు తక్షణమే ఇన్ పుట్ సబ్సిడీ ఇచ్చి రైతులను ఆదుకునే వాళ్ళని,ఈ కూటమి ప్రభుత్వంలో రైతులు నష్టపోయిన కూడా పట్టించుకునే నాధుడే లేడని,సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయకుండా,అరకొర చేసి సూపర్ సక్సెస్ అని మీటింగ్ లు పెట్టుకోవడం అది మీ ప్రభుత్వానికే చెల్లుబాటని, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం సంక్షేమ పథకాలు మొత్తం అమలు చేసిన మేము చెప్పుకోలేకపోయామని, మీరు అర కొర పథకాలు అందజేసి చెప్పుకోవడంలో గొప్ప అని అన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజల శ్రేయస్సు కోసం తీసుకున్న సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి పథకాలు ప్రజల మనసుల్లో నిలిచిపోయాయని,మా మాజీ సీఎం వైఎస్ జగన్ ఇచ్చిన ప్రతి హామీకి అమలకు గ్యారంటీ ఉంది, కానీ బాబు గారికి మోసం గ్యారంటీ మాత్రమే ఉంది" అని ఆమె ఎద్దేవా చేశారు.

మురారి రెడ్డి , కృష్ణా రెడ్డి , కాశీ విశ్వనాథ రెడ్డి ,బందే నవాజ్ గారు,దొరబాబు ,నరసన్న ఆచారి మాట్లాడుతూ ఇటీవల రోజుల్లో వెలుగులోకి వచ్చిన లిక్కర్ స్కామ్ కూటమి ప్రభుత్వ అసలు ముఖాన్ని బయటపెడుతుందన్నారు. ప్రజల సమస్యలపై దృష్టి పెట్టకుండా,కూటమి నేతలు తమ స్వార్థ ప్రయోజనాల కోసం మద్యం కుంభకోణాల్లో మునిగిపోయారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో మురారి రెడ్డి గారు,గోనెగండ్ల మండల అధ్యక్షులు కేవీ కృష్ణారెడ్డి, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ బందే నవాజ్, జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షులు దొరబాబు,రాష్ట్ర సాంస్కృతి విభాగం నాయకులు కాశీవిశ్వనాథ్ రెడ్డి,మండల ఉపాధ్యక్షులు చికెన్ రాజా,అల్లా బకాష్, పుట్టపాశం గంగాధర్, అగ్రహారం సర్పంచ్ రంగారెడ్డి, ఎంపిటిసి జైపాల్ రెడ్డి,పెద్ద మర్రి వీడు నాయకులు నరసన్న ఆచారి, గోనెగండ్ల మండలం బీసీ సెల్ అధ్యక్షులు ధనుంజయ్,గ్రామ అధ్యక్షులు కిష్టన్న గౌడ్,మాజీ సర్పంచ్ దేవేంద్ర,వెంకన్న గౌడ్, గజేంద్ర గౌడ్,మండలడాక్టర్ విభాగం నాయకులు కరీం,దరగల రఫీ, సచివాలయం కన్వీనర్ సుభాన్, కే లోకేష్,మురువణి నాగేష్,ఈ సురేష్ గౌడ్, కుమ్మరి తిమ్మప్ప, కేశన్న,రంగన్న, మండల బీసీ సెల్ నాయకులు నబి, మహబూబ్ బాషా, శిక్షావలి, పెద్దయ్య, లింగన్న, రామలింగప్ప, మాల తిమ్మప్ప,లింగమయ్య,ప్యాకెట్, వెంకటేశు తదితరులు పాల్గొన్నారు.



# ఉన్నత విద్యపై సమీక్షలో పాల్గొన్న ఎమ్మెల్యే

**ఎమ్మిగనూరు, అక్టోబర్, 8,(రిపబ్లిక్ న్యూస్):**
తిరుపతిలోని ఎస్వీ యూనివర్సిటీ సెనెట్ హాల్లో బుధవారం పబ్లిక్ అకౌంట్స్ కమిటీ ఆధ్వర్యంలో ఉన్నత విద్యపై సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. నిధుల కేటాయింపు, వినియోగంపై చర్చించారు. 2018 కాగ్ నివేదికలో ఎస్వీయూ అధిక వోల్టేజ్ కరెంట్ బిల్లు ఆలస్యం వల్ల రూ. 14. 33 కోట్ల నష్టంపై కమిటీ సమీక్ష జరిపింది.

## నందిగామ నియోజకవర్గంలో
# నకిలీ మద్యం కలకలం

### కంచికచర్లలో విస్తృతంగా ఎక్సైజ్ శాఖ తనిఖీలు

**ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల అక్టోబర్ 8 (రిపబ్లిక్ న్యూస్)**
నందిగామ నియోజకవర్గంలోని కంచికచర్ల మరియువీరులపాడు మండలాల్లో నకిలీ మద్యం విక్రయాల సమాచారం వెలుగు చూసిన నేపథ్యంలో, ఎక్సైజ్ శాఖ అధికారులు ఆకస్మిక తనిఖీలు చేపట్టారు.ఎక్సైజ్ సీఐ అశ్ర పున్నిషా బేగం నేతృత్వంలో మంగళవారం నుంచి ఈ తనిఖీలు కొనసాగు తున్నాయి. కంచికచర్ల మండల పరిధిలోని 5 మద్యం షాపులు, అలాగే వీరులపాడు మండలం లోని శరవణ భవ, లక్ష్మీ గణేష్, వెల్లంకి రాయల్ వైన్స్ లాంటి మద్యం దుకాణాల్లో తనిఖీలు నిర్వహించారు.ఇంతటితో ఆగకుండా, నకిలీ మద్యం ఇతర మార్గాల ద్వారా ప్రజల వద్దకు చేరవచ్చని అనుమానంతో కూల్ డ్రింక్స్ మరియు కిరాణా షాపుల్లో




కూడా తనిఖీలు చేపట్టినట్టు ఎక్సైజ్ సీఐ తెలిపారు.ఈ తనిఖీలకు ప్రధాన ఉద్దేశ్యం నకిలీ మద్యం తయారీ, సరఫరా మరియు విక్రయాలను అరికట్టడం అని స్పష్టం చేశారు. ప్రజలు ఇటువంటి కార్యకలాపా లపై అప్రమత్తంగా ఉండాలని, ఏవైనా అనుమానాస్పద సమాచారం ఉంటే వెంటనే ఎక్సైజ్ శాఖకు తెలియజేయా లని సూచించారు.


# కోడిపందెం,జూదం ఆడుతున్న వారిపై డ్రోన్ కెమెరాతో నిఘా

### ఐదు మంది పందెం రాయుళ్లు,ఒక కోడి,ఆరు ద్విచక్ర వాహనాలు సీజ్ చేసిన పోలీసులు

**రామసముద్రం (రిపబ్లిక్ న్యూస్ )**
అన్నమయ్య జిల్లాలో కోడిపందాలు,జూదంపై జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు అత్యాధునిక డ్రోన్ కెమెరాలతో నిఘా పెంచిన పోలీసులు.రామసముద్రం కొండ ప్రాంతంలో అక్రమంగా జరుగుతున్న కోడిపందాలను ఆడుతున్న వారిని గుర్తించారు.డ్రోన్‌ను చూడగానే, పందెంరాయుళ్లు ద్విచక్ర వాహనాలను అక్కడే వదిలేసి, కొండలు,గుట్టల గుండా పరుగులు తీశారు.డ్రోన్ దృశ్యాలను రికార్డు చేసిన పోలీసులు,సంఘటన స్థలం నుంచి వాహనాలను స్వాధీనం చేసుకున్నారు.డ్రోన్ ఆధారంగా పారిపోయిన ఐదు మంది నిందితులను గుర్తించి కఠిన



చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు.ఈ సందర్భంగా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ గారు మాట్లాడుతూ.."జిల్లాలో అసాంఘిక కార్యకలాపాలకు



పాల్పడితే ఉపేక్షించేది లేదని డ్రోన్ నిఘా ద్వారా మా పట్టు బలంగా ఉంది.చట్టాన్ని ఉల్లంఘించే వారిపై చర్యలు తీసుకొని కఠినంగా శిక్షిస్తామని ఎస్పై డి రమేష్ బాబు తెలియజేశారు.

# నందిగామ అభివృద్ధికి మరో ముందడుగు

### : అనాసాగరం నుంచి హనుమంతుపాలెం వరకు రోడ్లకు శంకుస్థాపన





**ఎన్టీఆర్ జిల్లా నందిగామ, అక్టోబర్ 8: (రిపబ్లిక్ న్యూస్)** నందిగామ పట్టణంలో మౌలిక వసతుల అభివృద్ధికి సంబంధిం చి కీలకమైన ప్రాజెక్టుకు శంకుస్థా పన చేయబడింది. అనాసాగరం నుంచి హనుమంతుపాలెం వరకు సీసీ మరియు బీటీ రోడ్ల నిర్మాణానికి ప్రభుత్వం విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య భూమి పూజ నిర్వహించారు.ఈ ప్రాజెక్టు రూ.1.48 కోట్ల వ్యయంతో, నాబార్డు (నేషనల్ బ్యాంక్ ఫర్ అగ్రికల్చర్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్) నిధులతో చేపట్టబడుతోంది.ఈ సందర్భంగా తంగిరాల సౌమ్య మాట్లాడుతూ, "నందిగామ పట్టణ అభివృద్ధి కోసం ప్రభుత్వం అంకితభావం తో పనిచేస్తోంది. ఈ రోడ్ల ద్వారా రవాణా సౌకర్యాలు మెరుగవు తాయి. ప్రాంతీయ ఆర్థిక అభివృద్ధికి ఇది దోహదం చేస్తుంది" అని పేర్కొన్నారు.కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ మండవ కృష్ణకుమారి, కూటమి నాయకులు, అధికారులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# 42 గ్రాములు బంగారు గొలుసు విరాళం

### ఆలయ ఈవో యం.రామక్రిష్ణ.



**పాణ్యం ప్రతినిధి అక్టోబర్ 08,(ప్రజా రిపబ్లిక్ న్యూస్)**
పాణ్యం స్థానిక ప్రముఖ శైవక్షేత్రం లక్షలాది మంది భక్తుల ఆరాధ్య దైవమైన పాణ్యం మండలం, ఎస్.కొత్తూరు గ్రామంలో వెలిసిన శ్రీ కొత్తూరు సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి 42 గ్రాములు బంగారు తాళిబొట్టు గొలుసు బుధవారం విరాళంగా వితరణ చేసినట్లు ఆలయ ఈవో యం.రామక్రిష్ణ తెలిపారు. తిరుపతి పట్టణమునకు చెందిన కర్నాటి సుబ్బ ప్రశాంత్, ధర్మపత్ని కర్నాటి స్వాతి వారి కుటుంబ సభ్యులకు శ్రీ స్వామి వారు ఇంటి ఇలవేల్పు కావడంతో మొక్కుబడిగా 42 గ్రాములు 4 తులముల,200 మిల్లీ గ్రాములు బంగారు తాళిబొట్టు గొలుసును ఆలయ అధికార సిబ్బందికి అందజేశారు. వారికి ఆలయ మర్యాదలతో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, శాలువాలతో సత్కరించి ప్రసాదము, స్వామి వారి కంకణం, స్వామి వారి ప్రతిమ అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన అర్చకులు సురేష్ శర్మ సిబ్బంది, ఆలయ సిబ్బంది సుబ్బారెడ్డి, నాగేశ్వరరావు మరియు దాత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# అధికార పార్టీ నాయకుడి చేతివాటం

**మల్లాపూర్ అక్టోబర్ 9 (రిపబ్లిక్ న్యూస్)**
మొన్న జరిగిన దసరా వేడుకలలో మల్లాపూర్ మండలంలో ఒక గ్రామంలోని కొందరు యువకుల మధ్య జరిగిన ఘర్షణలో పోలీస్ కేసు కాకుండా చూస్తానని నిందితుల నుండి 25,000 వసూలు చేసిన ఒక నాయకుడు???పోలీస్ కేసు కాకుండా నేను చూసుకుంటా అని నిందితుల దగ్గర నుండి డబ్బులు వసూలు చేసిన విషయం మండల వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది.

### యువతలో హెచ్ఐవి/ఎయిడ్స్ పై అవగాహన పెంచేలా
# మారథాన్ అక్టోబర్ 10న విజయవాడలో

### డాక్టర్ కె.నీలకంఠ రెడ్డి, ప్రాజెక్ట్ డైరెక్టర్, ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ

**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ అక్టోబర్ 8 (రిపబ్లిక్ న్యూస్)**
ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ప్రాజెక్ట్ డైరెక్టర్ డాక్టర్ కె. నీలకంఠ రెడ్డి, %×ూూ%తెలియజేసిన ప్రకారం, యువతలో హెచ్ఐవి/ఎయిడ్స్ పై అవగాహన కల్పించ డానికి జాతీయ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ సహకారంతో ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో ఒక ప్రత్యేక మారథాన్ కార్యక్రమం అక్టోబర్ 10, 2025 (శుక్రవారం)న నిర్వహించబడుతుంది.ఈ అవగాహన కార్యక్రమంలో భాగంగా, విజయవాడ పట్టణం లోని బీఆర్టీఎస్ రోడ్ %–% మీసాల రాజారావు వంతెన వద్ద నుంచి బీఆర్టీఎస్ సిగ్నల్ పాయింట్ వరకు 5%ఖ% రన్ నిర్వహించబడు తుంది. ఈ పరుగుదౌడు ఉదయం 6 గంటలకు ప్రారంభ మవుతుంది.ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయిలో నిర్వహించిన ఎంపికల్లో తొలి రెండు స్థానాల్లో నిలిచిన పురుషులు,మహిళలు, ట్రాన్స్‌జెండర్ విభాగాలకు చెందిన పాల్గొనేవారు పోటీగా పాల్గొంటారు. విజేతలకు విభాగా ల వారీగా మొదటి మరియు రెండవ బహుమతులు ప్రదానం చేయబడతాయి.

# రోడ్ అభివృద్ధి నిధులమంజూరు

### - కంచికచర్ల, వీరులపాడు, చందర్లపాడు మండలాలకు శుభవార్త!

**ఎన్టీఆర్ జిల్లా నందిగామ అక్టోబర్ 8 (రిపబ్లిక్ న్యూస్)**
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రోడ్లు మరియు భవనాల శాఖ ద్వారా నందిగామ నియోజక వర్గంలోని పలు కీలక రహదారు ల అభివృద్ధికి నిధులను మంజూరు చేసింది:కంచికచర్ల వీరులపాడు మండలాలకు సంబంధించి:గండేపల్లి ? నందలూరు (వయా గోకరాజుపల్లి, తాటిగుమ్మి) మార్గంలో బీటీ రోడ్డు నిర్మాణానికి రూ. 2.50 కోట్లుచందర్లపాడు మండలానికి:చందర్లపాడు ? పొక్కునూరు మార్గంలో



బీటీ రోడ్డు అభివృద్ధికి రూ. 2.50 కోట్లుఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, నందిగామ శాసనసభ్యులు తంగిరాల సౌమ్య,రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు,రోడ్లు–భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి కు,హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.ఈ నిధుల మంజూరుతో గ్రామీణ ప్రాంతాల్లో రవాణా సౌకర్యాలు మెరుగవుతాయని, ప్రజలకు ప్రయాణంలో సౌలభ్యం కలుగుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.నందిగామ నియోజకవర్గం అభివృద్ధి మార్గంలో వేగంగా ముందుకు సాగుతోందని ఆమె స్పష్టం చేశారు.

# ఎన్టీఆర్ జిల్లాలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం

**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ అక్టోబర్ 8 (రిపబ్లిక్ న్యూస్)**
విజయవాడలోని ఎం కన్వెన్షన్ హాల్ లో జరిగిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశానికి పార్టీ రీజినల్ కోఆర్డినేటర్ వై.వి.సుబ్బారెడ్డి, జిల్లాకు చెందిన పరిశీలకులు మోదుగుల వేణుగోపాల్ రెడ్డి, ఎమ్మెల్సీలు మొండితోక అరుణ్ కుమార్, మాజీ మంత్రులు, నియోజకవర్గ సమన్వయకర్తలు హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో మాజీ శాసన సభ్యులు డాక్టర్ మొండితోక జగన్మోహనరావు పాల్గొని



మాట్లాడుతూ,"పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్క కార్యకర్త సమిష్టిగా పనిచేయాలి. అధికార పార్టీ అవినీతిని నిర్దాక్షిణ్యంగా ఎండగట్టాలి," అని హితవు పలికారు.అలాగే, కూటమి ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై పోరాటం కొనసాగిస్తూ, ప్రజలకు మంచి చేసే దిశగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నడుస్తోందన్నారు.వై.వి.సుబ్బారెడ్డి పార్టీ నాయ కత్వానికి రానున్న రోజుల్లో చేపట్టాల్సిన కార్యాచరణపై స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. పార్టీ అధ్యక్షుడు దేవినేని అవినాష్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జిల్లాలో పార్టీ వ్యూహాలను మున్ముందు ఎలా ముందుకు తీసుకెళ్లాలన్న దానిపై చర్చించారు.

ప్రజా రిపబ్లిక్ — ప్రతి అక్షరం ప్రజల కోసం — RNI No./2023/87888
గురువారం 9 అక్టోబర్ 2025

# సంప్రదాయ బద్దంగా విగ్రహావిష్కరణ చేద్దాం

## -ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు



**కళ్యాణదుర్గం సాహిత్యం , అక్టోబర్ 08,(రిపబ్లిక్ న్యూస్):** నియోజకవర్గం అభివృద్ధిలో భాగంగా కంబదూరు రింగ్ రోడ్డులో వచ్చేనెల నవంబర్ 8న భక్త కనకదాస విగ్రహ ఆవిష్కరణ ప్రారంభోత్సవాన్ని నిర్వహిస్తామని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు పేర్కొన్నారు. భక్త కనకదాస జయంతిని రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తుందన్నారు. అందులో భాగంగానే విగ్రహావిష్కరణకు ముఖ్య అతిథులుగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని కానీ, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ని కానీ ఆహ్వానిద్దామని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు నియోజకవర్గ కురుబ సంఘం నాయకులకు తెలియజేశారు. ఈ సందర్భంగా అమిలినేని సురేంద్ర బాబు మాట్లాడుతూ ప్రతి గ్రామం నుంచి మహిళలు కళషాలతో ఊరేగింపుగా వచ్చి కురుబల సాంప్రదాయం ప్రకారం ఒక పండుగ వాతావరణంలో విగ్రహావిష్కరణ చేయాలన్నారు. అలాగే జిల్లా మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలను, జిల్లాలో ఉన్న కురుబ సంఘం నాయకులను కూడా ఆహ్వానించేలా ప్రణాళిక తయారు చేసుకోవాలన్నారు. నేటి నుంచే కార్యక్రమాలను రూపొందించుకుని అందుకు అనుగుణంగా అందరూ కలసి కట్టుగా పనిచేయాలని సూచించారు. ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు కురుబ కులస్థులకు చేనేత కార్డులు మంజూరు చేయించాలన్నారు. బ్రహ్మసముద్రం మండలం గుండిగానిపల్లి గ్రామానికి ఆర్టీసీ బస్సు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. అందుకోసం ఆర్టీసీ బస్సు గ్రామానికి వచ్చేలా చూడాలన్నారు. కుందుర్పి మండలం రుద్రంపల్లి గ్రామంలో వర్షాలకు ఇల్లు కూలి తల్లిదండ్రులు మృతి చెందగా అనాథగా మారిన అబ్బాయికి ఉద్యోగం ఇప్పించి ఆదుకోవాలని వినతి పత్రం అందజేశారు.

# "సూపర్ జీఎస్టీ -సూపర్ సేవింగ్స్" కార్యక్రమం ప్రారంభం

## జీఎస్టీ రెండు శ్లాబులకు పరిమితం - ప్రజలకు భారీ ఆర్థిక లాభాలు: ఎమ్మెల్యే బొండా ఉమ

**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ అక్టోబర్ 8 (రిపబ్లిక్ న్యూస్)**
తెలుగుదేశం పార్టీ విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం ఆధ్వర్యంలో "సూపర్ జీఎస్టీ %–% సూపర్ సేవింగ్స్" పేరిట విస్తృత ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభిం చనున్నట్లు ప్రభుత్వ విప్, సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వర రావు పార్టీ శ్రేణులకు ఆదేశించారు.
ఈ కార్యక్రమానికి సంబంధించిన సమావేశం 8వ తేదీ బుధవారం సాయంత్రం పార్టీ కార్యాలయం లో జరిగింది. డివిజన్, క్లస్టర్, బూత్ స్థాయి నాయకులు, ఇన్‌చార్జ్‌లు ఈ సమావేశానికి హాజరయ్యారు.

**సమావేశ హైలైట్స్:**
జీఎస్టీ వ్యవస్థను సరళీకరించ డం ద్వారా, ప్రస్తుతం రెండు శ్లాబులకు పరిమితం చేయడం వల్ల ప్రజలకు మరియు వ్యాపా రులకు ఆర్థికంగా అనేక లాభాలు కలుగుతాయని నేతలు తెలిపారు.
"ప్రతి ఇంటికి వెళ్లి కరపత్రాలను పంపిణీ చేసి, జీఎస్టీ వల్ల కలిగే ప్రయోజనాలను ప్రజలకు వివరించాలి" అని పార్టీ శ్రేణు లకు స్పష్టమైన ఆదేశాలు జారీ అయ్యాయి.
%మీణ్మా౼్రాా% లో ప్రతి బూత్ లెవల్ ఏజెంట్ తన ఫోటోతో పాటు, కరపత్రం ఇచ్చిన సమయంలో తీసిన



ఫోటోను అప్‌లోడ్ చేయాలని సూచించారు.
సభలో పాల్గొన్న ప్రముఖులు:
నవనీతం సాంబశివరావు %–% రాష్ట్ర కార్యదర్శి
%డ% నియోజకవర్గ కోఆర్డినేటర్
ఘంటా కృష్ణమోహన్ %–% ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి
%ూ౧% ఖాజా, రామకృష్ణ, జలకం రాజారావు %–౼్రా××జ% డైరెక్టర్
దాసరి ఉదయశ్రీ %–% మహిళా అధ్యక్షురాలు
%ూ౧% ఫర్వీన్, అమర్నాథ్ తదితరులు

**కార్యక్రమ ఉద్దేశ్యం:**
జీఎస్టీ కొత్త విధానాలు ప్రజలకు వివరించడం
పన్ను తగ్గింపుల వల్ల కలిగే ఆదా వివరించడం



వాటి ప్రభావాన్ని ప్రజల నెలవారీ ఖర్చులపై స్పష్టంగా చూపించటం
చిన్న, మధ్య తరహా వ్యాపారు లకు పన్నుల సౌలభ్యం వివరించడంజీఎస్టీ పట్ల అపోహలు తొలగిం చటం
%డ% అవగాహన పెంపొందించడం
ఈ కార్యక్రమం జీఎస్టీ పై ప్రజల కు అవగాహన పెంపొందించడ మే కాక, ఒక సంఘటిత ఉద్యమంలా సెంట్రల్ నియోజక వర్గంలో అమలు చేయాలని పార్టీ నాయకులు, కార్యకర్తలకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు.
ఈ కార్యాచరణ ద్వారా:
పన్నుల పరంగా పారదర్శకత పెరుగుతుంది, ప్రభుత్వ ఆదాయం పెరుగుతుంది, ప్రజలకు నేరుగా లబ్ధి చేకూరు తుంది, అలాగే రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుంది.

# నందిగామలో మాజీ సైనికులతో ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య భేటీ



**ఎన్టీఆర్ జిల్లా నందిగామ, అక్టోబర్ 8 (రిపబ్లిక్ న్యూస్)**
నందిగామ నియోజకవర్గ ఎమ్మెల్యే మరియు రాష్ట్ర ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య ను నేడు ఒక బృందం మాజీ సైనికులు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భం గా వారు తమ సమస్యలను ఆమె దృష్టికి తీసుకువచ్చారు. ప్రత్యేకంగా, విజయవాడలో రెండవ సి.ఎస్.డి (%జూణ%) క్యాంటీన్ ఏర్పాటు అవసరం ఉన్నదని తెలిపారు. ప్రస్తుతం ఉన్న సదుపాయం చాలామంది కి సరిపడడం లేదని, మరో క్యాంటీన్ ఏర్పాటు ద్వారా భవిష్యత్తులో పదవీవిరమణ పొందే సైనికులకూ సౌకర్యంగా ఉంటుందని వివరించారు. మాజీ సైనికుల అభ్యర్థనపై స్పందించిన ఎమ్మెల్యే సౌమ్య, ఈ అంశాన్ని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, తగిన చర్యలు తీసుకునేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే, దేశానికి సేవ చేసిన మాజీ సైనికుల త్యాగం అమూల్యమని పేర్కొన్నారు. ఈ సమావేశంలో మాజీ సైనిక సంఘ జిల్లా అధ్యక్షుడు మోటూరి శంకర్ రావు, నియోజకవర్గ అధ్యక్షులు వాసిరెడ్డి ప్రసాద్, ఎల్. కోటేశ్వరరావు, ఇతర నాయకులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# బోయకొండ ఆలయ చైర్మన్ పదవి జనసేనకి ఇవ్వాలి

**చౌడేపల్లి అక్టోబర్ 08 రిపబ్లిక్ న్యూస్**
బోయకొండ ఆలయ చైర్మన్ పదవిని జనసేన నాయకులు సిరివేలు గంగాధర్ (చిన్నా రాయల్) కు ఇవ్వాలని పుంగనూరు నియోజకవర్గ జనసేన నాయకులు రాష్ట్ర మంత్రి నాదెండ్ల మనోహర్ ను కలిసి విన్నవించారు. పుంగనూరు సింగల్ విండో చైర్మన్ పగడాల రమణ, పుంగనూరు జనసేన ఇన్చార్జ్ సిరివేలు గంగాధర్ (చిన్నా రాయల్), పుంగనూరు జనసేన నాయకులు కోలా సోమశేఖర్ లు మంత్రి నాదెండ్ల మనోహర్ ను కలిశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ బోయకొండ ఆలయ కమిటీ చైర్మన్ జనసేనకు ఇచ్చేందుకు ప్రతిపాదనలు పంపామని తెలియజేసినట్లు వారు తెలిపారు. అలాగే పుంగనూరు నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న అన్ని నామినేటెడ్ పదవుల్లోనూ జనసేన నాయకులకు



సముచిత స్థానం కల్పించనున్నట్లు ఆయన తెలిపినట్లు వారు తెలిపారు. త్వరలో తాను పుంగనూరు నియోజకవర్గంలో పర్యటించి జనసేన నాయకులు జనసైనికులు, వీరమహిళలు సమస్యలు తెలుసుకుని తీసుకోవాల్సిన అంశాలపై చర్చించనున్నట్లు ఆయన తెలిపినట్లు జనసేన నాయకులు తెలిపారు. అలాగే ఉమ్మడి చిత్తూరు జిల్లా జనసేన జిల్లా అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ గారిని కూడా పుంగనూరు జనసేన నాయకులు కలిసారు. ఈ సందర్భంగా వారు పుంగనూరు నియోజకవర్గంలో ప్రస్తుత రాజకీయాలపై చర్చించారు. పార్టీలో కష్టపడిన ప్రతి వ్యక్తికి తగిన గుర్తింపు ఉంటుందని పదవులు ఆశించకుండా కష్టపడుకుంటూ వెళ్తే పదవులు మనల్ని వెతుక్కుంటూ వస్తాయని డాక్టర్ హరిప్రసాద్ తెలిపినట్లు జనసేన నాయకులు తెలిపారు. అలాగే బోయకొండ ఆలయ చైర్మన్ పదవిని జనసేన పుంగనూరు ఇంచార్జ్ గంగాధర్ (చిన్న రాయల్) కు ఇవ్వాలని తాను కూడా అధిష్టానానికి లేక పంపినట్లు ఆయన తెలిపినట్లు జనసేన నాయకులు తెలిపారు.

# ఎమ్మెల్యే బివి కృషితో మట్టి రోడ్లకు మోక్షం..!

## -గుంతల రోడ్లకు మహర్దశ

## - ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలిపిన గ్రామ వాసులు




**ఎమ్మిగనూరు, అక్టోబర్, 8,(రిపబ్లిక్ న్యూస్) :**గత ఐదేళ్ల వైసీపీ పాలనలో గ్రామీణ గుంతల మట్టి రోడ్లు నిర్లక్ష్యానికి గురయ్యాయి. కొన్నింటికి నిధులు మంజూరైనా ప్రజాప్రతి నిధులు మట్టి రోడ్లు వేయలేకపోయారు. దీంతో ఆ గ్రామ ప్రజలు, అంగన్వాడీ స్కూల్ పిల్లలు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కడివేళ్ల గ్రామ తెలుగుదేశం నాయకులు ఎమ్మెల్యే ద్రుష్టి కి తీసుకెళ్లిన మూడు రోజులకే మట్టి రోడ్డు కు అనుమతి ఇవ్వడం జరిగింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనతి కాలంలోనే మట్టి రోడ్ల నిర్మాణానికి ఎమ్మిగనూరు ఎమ్మెల్యే డా " బీవీ జయ నాగేశ్వర రెడ్డి ఆదేశాల మేరకు కడివేళ్ల గ్రామ అధ్యక్షులు బోయ గుంటెప్ప భూమి పూజ చేసి, పనులు ప్రారంభించడంతో గ్రామీణులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వర రెడ్డి కి కడివేళ్ల గ్రామస్థులు కృతజ్ఞతలు తెలుపుతున్నారు. ఈ కార్యక్రమం లో తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శాసన వ్యవస్థ కమిటీ ఆదేశాలను తేలిగ్గా తీసుకుంటే ఉపేక్షించం

## పియుసి చైర్మన్ కూన రవికుమార్

**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ అక్టోబర్ 8 (రిపబ్లిక్ న్యూస్)**
శాసన వ్యవస్థ కమిటీలను తేలిగ్గా తీసుకుంటే ఉపేక్షించేది లేదని ప్రభుత్వ రంగ సంస్థల సంఘం (పియుసి) చైర్మన్ కూన రవికుమార్ స్పష్టం చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలు ఖర్చు చేసే ప్రతి పైసా శాసన వ్యవస్థకు సమాధానం చెప్పాల్సి ఉంటుం దని ఆయన పేర్కొన్నారు. ఎన్టీఆర్ జిల్లా కలెక్టరేట్లో బుధవారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఏడు ప్రభుత్వ రంగ సంస్థల పనితీరుపై కమిటీ సభ్యులు సమీక్ష చేపట్టారు. పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో నిర్వహించిన ఈ సమావేశానికి పియుసి చైర్మన్, సభ్యులు హాజరయ్యారు. వారికి జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా 236 ప్రభుత్వ రంగ సంస్థలు ఉన్నాయని, వాటికి సంబంధిం చిన ఆడిట్ నివేదికలు, ఆదాయ - వ్యయ ఖాతాలపై సమగ్ర అధ్యయనం చేస్తామని తెలిపారు. కొన్ని సంస్థల




ఉన్నతాధికారులకు ఈ కమిటీ గురించి సరైన అవగాహన లేకపోవడం దురదృష్టకరమని అభిప్రాయపడ్డారు. కమిటీ ఆదేశాలను అవహేళన చేయడం లేదా హాజరుకావడం లో నిర్లక్ష్యం చూపడం తగదని హెచ్చరించారు. ఏపీ సిపిడిసిఎల్, ఏపీ ఆయిల్ ఫెడ్, ఏపీ గ్రీనింగ్ అండ్ బ్యూటి ఫికేషన్ కార్పొరేషన్ నివేదికలను కమిటీ సమగ్రంగాపరిశీలించింది. ఏపీ సిపిడిసిఎల్‌కు ప్రజల నుంచి వసూలు చేసిన సెక్యూరిటీ డిపాజిట్ పూర్తిగా తిరిగి చెల్లించడం లేదని, అధికంగా వసూలు చేసి తక్కువగా వెనక్కి ఇవ్వడంపై పలు ప్రశ్నలు ఎదుర్కొన్నాయి. కమిటీ సభ్యులు వసంత కృష్ణ ప్రసాద్, అయితా బత్తుల ఆనందరావులు ప్రజా సమస్యల పై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. కొందరు లైన్‌మెన్ స్థానంలో



అనధికారికంగా పనులు చేయించడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని వారు పేర్కొన్నారు. ఇక ఏపీ ఆయిల్ ఫెడ్ లాభాల్లో నడుస్తున్నందున కమిటీ వారు అభినందనలు తెలిపారు.
ఈ సమావేశంలో ఎమ్మెల్యేలు గౌతు శిరీష, వర్ల కుమార్ రాజా, తెనాలి శ్రావణ్ కుమార్,ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, శాసనసభ సంయుక్త కార్యదర్శి సుబ్బారెడ్డి, ఇతర అధికారులు, ప్రభుత్వ రంగ సంస్థల ప్రతినిధు లు పాల్గొన్నారు.

# మదనపల్లిలోని ప్రభుత్వ పాఠశాలలో శక్తి బృందం అవగాహన కార్యక్రమం





**మదనపల్లి(రిపబ్లిక్ న్యూస్)** విద్యార్థినుల భద్రత, అత్యవసర పరిస్థితుల్లో ఎవరిని సంప్రదించాలి ఇతర ముఖ్యమైన విషయాల గురించి పోలీసులు విద్యార్థులకు సూచనలు ఇవ్వడం జరిగింది. జిల్లా వ్యాప్తంగా మహిళలకు,విద్యార్థినులకు అవగాహన కల్పిస్తున్న శక్తి టీం బృందాలకు,జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ గారు అభినందనలు తెలియజేశారు. ఆయన మాట్లాడుతూ..మహిళల రక్షణకు 24 గంటలు పోలీసులు అండగా ఉంటారని,సమస్యలు ఎదురైనప్పుడు భయపడకుండా పోలీసులను సంప్రదించాలని,ఎస్పీ గారు మహిళలకు విద్యార్థినులకు పిలుపునిచ్చారు. మహిళలు చిన్నారులపై జరిగే నేరాలు,ఫోక్సో కేసులు,వేధింపులు గురి చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని,రౌడీ షీటర్ల,నేరస్తుల కదలికల పై ప్రత్యేక నిఘా కొనసాగుతుందని తెలియజేశారు. చెరువులు,నీటి కుంటలు, బోర్లు ఉన్న ప్రమాదకర ప్రదేశాలకు వెళ్లకూడదని హెచ్చరించారు. సైబర్ క్రైమ్, సోషల్ మీడియా మోసాలపై జాగ్రత్త వహించాలన్నారు.

# వైసిపి నాయకులు రామాంజులు పార్థివ దేహానికి నివాళి అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన మదనపల్లె వైసిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్...



**మదనపల్లి (రిపబ్లిక్ న్యూస్) అక్టోబర్ 8**
మదనపల్లె మండలం పొన్నేటిపాలెం పంచాయతీ పనసమాకులపల్లె వైసీపీ నాయకులు రాజ్‌కుమార్ (రాజు) తండ్రి ఆర్.రామాంజులు (68) గుండెపోటుతో మృతి చెందారు. వైసిపి మదనపల్లె సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ రామాంజులు పార్థివ దేహానికి నివాళి అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. పార్టీ ఎల్లవేళలా నాయకులకు కార్యకర్తలకు అండగా ఉండి వారికి సేవ చేయడానికి కృషి చేస్తానని తెలియజేశారు. నిస్సార్ అహమ్మద్ తోపాటు రఘునాథ్‌రెడ్డి, మల్లికార్జునరెడ్డి, శంకర్‌నాయక్, జబివుల్లా, రాజేష్, రఘు,పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు పై జిల్లా స్థాయి సమీక్ష సమావేశం నేరుగా జాయింట్ కలెక్టర్ నేతృత్వంలో టెలికాన్ఫరెన్స్




**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ అక్టోబర్ 8 (రిపబ్లిక్ న్యూస్)**
నంద్యాల జిల్లా జాయింట్ కలెక్టర్ గారు అక్టోబర్ 8, 2025 న జెన్నెల్ ధాన్యం కొనుగోలు సీజన్ ను పురస్కరించుకొని టెలికాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా స్థాయి ధాన్యం కొనుగోలు కమిటీ సభ్యులు, జిల్లా పౌర సరఫరాల మేనేజర్, ఆర్డీవోలు, తహసీల్దార్లు, అసిస్టెంట్ స్టాటిస్టికల్ ఆఫీసర్లు (%ూూూం%), సివిల్ సప్లైస్ డీలర్లు (%జూ ణమ్మశ్రీవతీం%), అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ (%ూణూం%), మండల వ్యవసాయ అధికారులు (%హీూం%), గ్రామ వ్యవసాయ సహాయకులు (%వూూం%) పాల్గొన్నారు. జిల్లాలో ఈ ఖరీఫ్ సీజన్ కు సంబంధించి మొత్తం 3,03,154 మెట్రిక్ టన్నుల ధాన్యం సాగు జరిగినట్టు జాయింట్ కలెక్టర్ గారు తెలిపారు. ఇందులో కనీసం 2,00,000 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయాలని లక్ష్యంగా నిర్దేశించారు. ఈ లక్ష్యాన్ని సాధించేందుకు అన్ని ఏర్పాట్లు సమయానికి పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జాయింట్ కలెక్టర్ ముందుగా అక్టోబర్ 20, 2025 నుండి ధాన్యం కొనుగోలు కేంద్రా లను ప్రారంభించనున్నట్లు తెలియజేశారు. %=ూఖ% ల వద్ద గోనె సంచుల లభ్యత, మిల్లుల నుండి బ్యాంక్ గ్యారంటీల సేకరణ వంటి అంశాల్లో జాప్యం లేకుండా చూడాలని సూచించారు. ఈ–క్రాప్ నమోదు ప్రక్రియను తక్షణమే పూర్తి చేయాలని, ధాన్యాన్ని తరలించే వాహనాల రిజిస్ట్రేషన్ మరియు వాటిలో %ఖూ% వ్యవస్థల స్థాపన పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని అధికారు లను ఆయన ఆదేశించారు.
జిల్లా రైతులకు కలిగే ప్రయోజ నాలను దృష్టిలో ఉంచుకుని ధాన్యం కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు అధికారులు సమిష్టిగా పనిచేయాలని జాయింట్ కలెక్టర్ అన్నారు.

# పేలిన 108 అంబులెన్స్ టైర్.. అపస్మారక స్థితిలో వృద్ధుడు

## ప్రాణాపాయ స్థితిలో ఉన్న వ్యక్తిని తరలిస్తుండగా మార్గ మధ్యలో సంఘటన

### మరో వాహనం వచ్చేవరకు వెంటిలేటర్ పైనే వృద్ధుడి ఎదురుచూపులు

**బండి ఆత్మకూరు,అక్టోబర్ 8, (రిపబ్లిక్ న్యూస్):-** ప్రాణాపాయ స్థితిలో ఉన్న వృద్ధుడిని వెలుగోడు సిహెచ్సి నుంచి నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించే క్రమంలో ప్రమాదవశాత్తు 108 వాహనం వెనక టైర్ పేలింది. దీంతో అప్పటికే అపస్మారక స్థితిలో ఉన్న వృద్ధుడికి ఒక్కసారిగా ప్రాణం పోయేంత పనేయింది. వివరాల్లోకి వెళితే వెలుగోడు మండలం, బోయరేవుల గ్రామానికి చెందిన బిల్లా బక్కన్న అనే వృద్ధుడు వెలుగోడు సిహెచ్సిలో చికిత్స పొందుతున్నాడు. ఆయనకు మెరుగైన వైద్యం అందించడం కోసం అక్కడి వైద్యులు నంద్యాల ప్రభుత్వాసుపత్రికి రెఫర్ చేశారు. ఈ క్రమంలో వారి బంధువులు మంగళవారం మధ్యాహ్నం 108 వాహనంలో తరలించే క్రమంలో సిబ్బంది బాధితుడికి వెంటిలేటర్ మీద చికిత్స అందిస్తున్నారు. మార్గమధ్యలో బండి ఆత్మకూరు సమీపాన 108 వాహనం టైరు పేలిన సంఘటనతో ఎవరికి ఏమి ప్రమాదం జరగనప్పటికీ బాధితుడితో పాటు వారి బంధువులు,108 సిబ్బంది ఒకసారిగా ఆందోళనకు గురయ్యారు. వెంటనే తేరుకున్న 108 సిబ్బంది ఆయనకు చికిత్స అందిస్తూనే మరో వాహనం కోసం ప్రయత్నం సాగించారు. మరో వాహనం వచ్చేవరకు అక్కడే వేచి




ఉన్నారు. అయితే గంట సమయం లోపు మరో 108 వాహనం రావడంతో బాధితుడిని అందులోకి ఎక్కించి చికిత్స అందిస్తూనే నంద్యాలకు తరలించారు.దీంతో బాధితుడి బంధువులు ఊపిరి పీల్చుకున్నారు. కాగా 108 వాహనాల నిర్వహణ సక్రమంగా లేకపోవడం వల్లే మార్గమధ్యలో ఇలాంటి సంఘటనలు ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని బాధితులు వాపోయారు. ఇప్పటికైనా ప్రభుత్వ పెద్దలు 108 వాహనాల నిర్వహణపై దృష్టి సారించి వాటికి తగిన మరమ్మత్తులు చేయించి



ప్రజల ప్రాణాలు కాపాడే వాహనాలను అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# జనవాసాల మధ్య బాణాసంచా ఏర్పాటు చేస్తే చర్యలు తప్పవు

### తాండూరు మున్సిపల్ కమిషనర్ బి. యాదగిరి

**తాండూరు, అక్టోబర్ 8 (రిపబ్లిక్ న్యూస్)**



దీపావళి సందర్భంగా ఏర్పాటు చేసే బాణాసంచా దుకాణాల నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, అనుమతి పొంది జనవాసాలకు దూరంగా ఏర్పాటు చేయాలని తాండూరు మున్సిపల్ కమిషనర్ బి. యాదగిరి పేర్కొన్నారు. బుధవారం తాండూరు మున్సిపల్ కార్యాలయంలో పట్టణంలో బాణాసంచా దుకాణాలు ఏర్పాటు చేసే యజమానులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ యాదగిరి మాట్లాడుతూ.. పట్టణంలో నివాస ప్రాంతాలలో బాణాసంచా దుకాణాలను ఏర్పాటు చేయడానికి వీలులేదని స్పష్టం చేశారు. జనవాసాల మధ్య ఏర్పాటు చేస్తే నిబంధన ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. లైసెన్స్ పొందటానికి ముందు నిబంధనలో మేరకే ఎన్ ఓ సి లను పొందాలని తెలిపారు. ఈ సమావేశంలో మేనేజర్ నరేందర్ రెడ్డి, ఇన్చార్జ్ సానిటరీ ఇన్స్పెక్టర్లు ఉమేష్ కుమార్, వెంకటయ్య మరియు వ్యాపార ప్రతినిధులు తదితరులు ఉన్నారు

# మదనపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కోకో పోటీలు....



**మదనపల్లి (రిపబ్లిక్ న్యూస్) అక్టోబర్ 8**



మదనపల్లి డివిజన్ స్కూల్ గేమ్స్ పోటీలలో భాగంగా 15 మండలాల్లోని బాల బాలికలు ఈ పోటీలలో పాల్గొన్నారు.ఇందులో అండర్ 14 బాలికల విజేతలుగా తంబళ్లపల్లె,రన్నర్స్ గా రామసముద్రం నిలిచారు.అండర్ 17 బాలికల పోటీలలో విజేతగా రామసముద్రం, రన్నర్స్ గా తంబళ్ల పల్లె నిలిచారు.అండర్ 14 బాలుర విజేతగా మదనపల్లి,రన్నర్స్ గా రామసముద్రం నిలిచారు. అండర్ 17 బాలుర విజేతగా పీలేరు, రన్నర్స్ గా పీటీఎం నిలిచారు.ఈ కార్యక్రమంలో జిల్లా స్కూల్ గేమ్స్ కార్యదర్శి నాగరాజ,ఝాన్సీ రాణి,డివిజన్ కార్యదర్శి భద్రయ్య,శివ శంకర్,వ్యాయామ ఉపాధ్యాయులు నరేష్,బాలాజీ,పార్థ,దిలీప్, మహేష్,శ్రీనివాస్,వరలక్ష్మి,దేవకీ,ఉమా,మహేంద్ర,అంజనప్ప ఇతర వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు...

# వినూత్న బోధనా పద్ధతుల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందాలి.

### ప్రయివేట్ విద్యాసంస్థల్లో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు మంచి పరిణామం.

### నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.

**నంద్యాల బ్యూరో, అక్టోబర్ 8,(రిపబ్లిక్ న్యూస్):**

వినూత్న బోధనా పద్ధతుల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడం ఎంతో అవసరమని, ప్రయివేట్ విద్యాసంస్థల్లో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు ఇవ్వడం మంచి పరిణామమని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు.ఆంధ్రప్రదేశ్ ప్రవేట్ అన్ ఎయిడెడ్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ (అపుస్మా) ఆధ్వర్యంలో బుధవారం నంద్యాల ఆర్కే ఫంక్షన్ హాల్ లో అపుస్మా బెస్ట్ టీచర్స్ అవార్డు కార్యక్రమం జిల్లా అధ్యక్షులు బిజ్జం సుబ్బారెడ్డి అధ్యక్షతన జరిగింది.ముఖ్య అతిథిగా నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ బైరెడ్డి శబరి, అపుస్మా చైర్మన్ ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి హాజరయ్యారు .ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ ప్రభుత్వ ఉపాధ్యాయులకు మాత్రమే ప్రభుత్వం ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డులను ప్రదానం చేస్తుందని, వాటి ఆధారంగా తీసుకొని ప్రవేట్ స్కూల్లో మంచి బోధన చేసే వారిని కూడా ఉత్తమ ఉపాధ్యాయులుగా గుర్తించాలని ఉద్దేశంతో ఆంధ్రప్రదేశ్ ప్రవేట్ అన్ ఎయిడెడ్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ (అపుస్మా) నిర్వహించిన ఈ



అవార్డులు అందించడం మంచి శుభపరిణామం అన్నారు.ఉపాధ్యాయులు దేశ భవిష్యత్తుకు మార్గదర్శకాలని , జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డు పొందిన వారికి అభినందనలు తెలియజేశారు . వినూత్న బోధనా పద్ధతులలో , విద్యార్థుల వృద్ధికి అంకితభావం, క్లిష్ట పరిస్థితుల్లోనూ అభ్యాస విజయాలను పెంపొందడంలో , స్ఫూర్తిదాయకమైన బోధన వంటి విషయాల్లో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారికి అపుస్మా వారి బెస్ట్ టీచర్స్ అవార్డుల ప్రదానోత్సవంలో గుర్తింపు దక్కిందన్నారు .ఉపాధ్యాయులకు ఏదైనా సమస్యలు ఉంటే నా దృష్టికి తీసుకొని రావాలని వాటిని కచ్చితంగా పరిష్కరిస్తానని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి హామీ ఇచ్చారు.అనంతరం అపుస్మా బెస్ట్ టీచర్స్ అవార్డు లోగోను ఆవిష్కరించారు అలాగే బెస్ట్ టీచర్స్ అవార్డు పొందిన వారిని మేమేంటోతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో అపుస్మా స్టేట్ ప్రెసిడెంట్ తులసి విష్ణు



ప్రసాద్ , స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ రమణారెడ్డి , నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ , అపుస్మా స్టేట్ వైస్ ప్రెసిడెంట్ %ఢ% శాంతినికేతన్ స్కూల్స్ అధినేత సుధాకర్ , శ్రీరామకృష్ణ విద్యా సంస్థల అధినేత డాక్టర్ జి రామకృష్ణారెడ్డి , గురు రాఘవేంద్ర విద్యాసంస్థల అధినేత దస్తగిరి రెడ్డి , రావుస్ విద్యాసంస్థల అధినేత అప్పారావు , కేశవరెడ్డి విద్యా సంస్థల అధినేత నాగిరెడ్డి కేశవరెడ్డి , నవభరస్కూలు హుస్సేన్,వెంకటస్వామి , వికాస్ వలి , ఇషాక్ వలి , హుస్సేన్ భాష , ఉత్తేజ్ కుమార్ , హుస్సేన్ వలి , మోహిన్, అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరిని ఘనంగా సన్మానం చేశారు.

# ఆసుపత్రి వద్ద పేదలకు అన్నదానం

**అనంతపురం అర్బన్, అక్టోబర్ 08,(రిపబ్లిక్ న్యూస్):**



ప్రభుత్వ ఆసుపత్రికి నిత్యం వందల మంది పేదలు సుదూర ప్రాంతాల నుంచి వస్తుంటారు. వీరి ఆకలి తీర్చడానికి నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్ మరియు ఓం శ్రీ విఘ్నేశ్వరాయ నమః శ్రీ సద్గురు సాయినాథ్ మహారాజ్ అన్న ప్రసాద సేవా సమితి నిర్వాహకులు నిర్మలమురళి, ఓబులపతి, చంద్రశేఖర్, నబి రసూల్, కిష్టప్ప వారి సహకారంతో ప్రభుత్వ ఆసుపత్రి వద్ద బుధవారం అన్నదాన కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదల ఆకలి తీర్చడం ప్రతి ఒక్కరూ అదృష్టంగా భావించాలన్నారు. అన్ని దానాల కన్నా అన్నదానం మిన్న అనే గొప్పతనాన్ని తెలుసుకోవాలన్నారు. మనం ఎన్ని పనులు కార్యక్రమాలు చేసిన ఆకలి తీర్చుకోవడానికే అన్న విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించుకోవాలన్నారు. వీలున్న ప్రతి ఒక్కరూ పేదలు ఉన్న ప్రాంతాల్లో అన్నదాన కార్యక్రమాలు చేయాలని పిలుపునిచ్చారు. అవసరంలో ఆపదలో ఉన్న వారికి సహాయం చేయాలని కోరారు. దాతల సహకారంతో మరింత మందికి అన్నదానం చేయటానికి కృషి చేస్తామని వారు తెలిపారు.

# రెడ్‌క్రాస్ సమాజ సేవా విస్తరణ దిశగా కొత్త కమిటీ అడుగులు

### రెండవసారి చైర్మన్‌గా దస్తగిరి పర్ల ఎన్నిక

**నంద్యాల బ్యూరో, అక్టోబర్ 8, (రిపబ్లిక్ న్యూస్):** ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా ప్రెసిడెంట్, జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి గారి ఆదేశాల మేరకు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా ఏజీఎం సమావేశం ఏర్పాటు చేసి నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగిందని ఇన్చార్జ్ రెడ్ క్రాస్ చైర్మన్, డిఆర్ఓ రాము నాయక్ గారు తెలిపారు. బుధవారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లా ఏజీఎం సమావేశం నిర్వహించి, నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు.జిల్లా కలెక్టర్ సూచనల మేరకు రెడ్ క్రాస్ కార్యకలాపాలను బలోపేతం చేయడం, సమాజ సేవలను విస్తరించడం లక్ష్యంగా నూతన కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పాత కమిటీలోని కొంతమంది సభ్యులతో పాటు పట్టణంలోని ప్రముఖ వైద్యులను, విద్యాసంస్థల ప్రతినిధులను చేర్చి కొత్త కమిటీని రూపుదిద్దారన్నారు. అలాగే, కొంతమంది పట్టణ ప్రముఖులను ఎక్స్-ఆఫీషియో సభ్యులుగా




చేర్చనున్నట్లు తెలిపారు. ఈ ఎన్నికల్లో రెండవసారి చైర్మన్‌గా దస్తగిరి పర్ల ఎన్నికవగా, వైస్ చైర్మన్‌గా డాక్టర్ మమతారెడ్డి, కోశాధికారిగా డి. నాగేశ్వరరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతన మేనేజ్మెంట్ కమిటీలో డాక్టర్ ఆరిఫా భాను, డాక్టర్ నిషితా రెడ్డి, డాక్టర్ నెరవాటి అరుణకుమారి, ఉస్మాన్ భాష, పేరుసోముల నరసింహమూర్తి, తెలకపల్లి రాధాకృష్ణయ్య, శ్రీశైలం నాగశేషయ్య, యాకూబ్ తదితరులు సభ్యులుగా ఎన్నికయ్యారు.ఈ ఎన్నికల ప్రక్రియకు రాష్ట్ర కమిటీ తరఫున రాష్ట్ర కోశాధికారి రామచంద్ర రాజు అబ్జర్వర్‌గా హాజరయ్యారు. కర్నూలు జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ డాక్టర్ కే.జీ. గోవిందరెడ్డి, రెడ్ క్రాస్ ప్రస్తుత జిల్లా సెక్రటరీ మరియు కలెక్టరేట్ ఏఓ శుభకర్, జిల్లా కోఆపరేటివ్ డివిజన్ అధికారి (ఎన్నికల అధికారి) జానకిరాముడు, సబ్ రిజిస్ట్రార్ వెంకటసుబ్బయ్య తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎన్నికైన చైర్మన్ దస్తగిరి పర్ల మాట్లాడుతూ, "గౌరవ జిల్లా కలెక్టర్ గారి మార్గదర్శకత్వంలో నంద్యాల జిల్లాలో రెడ్ క్రాస్ సేవలను మరింత విస్తరించే దిశగా కృషి చేస్తాం. ప్రతి కాలేజీ, ప్రతి పాఠశాలలో జూనియర్ మరియు యూత్ రెడ్ క్రాస్ యూనిట్లను ఏర్పాటు చేసి, విపత్కర పరిస్థితుల్లో సహాయక సైన్యంగా తీర్చిదిద్దడమే మా ప్రధాన లక్ష్యం" అని తెలిపారు. పట్టణంలోని వైద్యులు, విద్యాసంస్థల ప్రతినిధులు, రెడ్ క్రాస్ సభ్యులతో సమన్వయంతో సేవా కార్యక్రమాలను మరింత విస్తరించేందుకు కృషి చేస్తామని దస్తగిరి పర్ల తెలిపారు. రెడ్ క్రాస్ కార్యకలాపాలకు సహకరించిన జిల్లా కలెక్టర్ గారికి, జిల్లా అధికారులకు, రాష్ట్ర రెడ్ క్రాస్ ప్రతినిధులకు, జిల్లా రెడ్ క్రాస్ సభ్యులందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.

# శ్రీశైలం ట్రస్ట్ బోర్డు మెంబర్ భరద్వాజ శర్మకు అభినందనల వెల్లువ

**బండి ఆత్మకూరు, అక్టోబర్ 8, (రిపబ్లిక్ న్యూస్)-**



శ్రీశైలం దేవస్థానం ఆలయ పాలకమండలి సభ్యులుగా నియమితులైన ప్రముఖ ఆయుర్వేద వైద్య నిపుణులు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు చిట్టిబోట్ల భరద్వాజ శర్మను పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు అభినందించారు. మంగళవారం తెలుగుదేశం పార్టీ మండల ఇన్చార్జి ముమ్మడి నాగ కృష్ణారెడ్డి, ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి చలమయ్యలతోపాటు మండలంలోని బి.కోడూరు గ్రామానికి చెందిన దుబ్బ సుధాకర్ రెడ్డి, కొండమాల శ్రీనివాసులు, బి.ప్రతాప్, కడమల కాలువ పబ్బతి రంగస్వామిలు భరద్వాజ శర్మను ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పూలమాలలు,శాలువాలతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఆయన నియామకానికి సహకరించిన శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి, కూటమి నేతలు,జిల్లా నేతలకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# ప్రజలు విష జ్వరాల పట్ల అవగాహన కలిగి ఉండాలి

### -డిఎంహెచ్వో డాక్టర్ ఆర్.వెంకటరమణ.

**నంద్యాల బ్యూరో, అక్టోబర్ 8,(రిపబ్లిక్ న్యూస్):** నంద్యాల జిల్లా నంద్యాల నందు పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గాంధీ నగర్ మీటింగు హాల్ నందు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఆర్ వెంకటరమణ ఆధ్వర్యంలో కీటక జనిత వ్యాధుల నియంత్రణ కార్యక్రమం పై అవగాహన మరియు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.కార్యక్రమంలోజిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఆర్ వెంకటరమణ




గారు మాట్లాడుతూ మలేరియా డెంగ్యూ చికెన్ గునియా మెదడువాపు, బోదకాలు వంటి వ్యాధులు దోమకాటు వల్ల వస్తుందని,గ్రామ పట్టణ ప్రాంతాల్లో దోమకాటుకు ప్రజలు గురికాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి,మరియు జ్వరాలపై అవగాహన కల్పిస్తూ వ్యాధి లక్షణాలపై వారికి తెలియజేయాలని గ్రామాలలో పట్టణలలో దోమలపై అవగాహన కల్పించాలని.దోమలవల్ల కాటు వల్ల జరిగే ప్రాణాహాని గురించి ప్రజలుకు అవగాహన మరియు ప్రతి శుక్రవారం ప్రజలు ఫ్రై డే డ్రై డే పై అవగాహన కల్పించాలని తెలియచేశారు.కార్యక్రమంలో డాక్టర్ నిరంజన్, మెడికల్ కాలేజ్ అసిస్టెంట్ ప్రొఫెసర్ , మలేరియా అధికారి సి చంద్రశేఖర్,సహాయ జిల్లా అధికారి కె సత్యనారాయణ, మలేరియా ఆఫీసు సిబ్బంది జిల్లా లోని సబ్ యూనిట్ అధికారులు సూపర్ వైజర్ సిబ్బంది ఆరోగ్య కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# బోయకొండలో పర్యాటక స్థలాన్ని పరిశీలించిన డిటిసిఓ నరేంద్ర కుమార్



**చౌడేపల్లి అక్టోబర్ 08 రిపబ్లిక్ న్యూస్** శక్తి క్షేత్రం బోయకొండ సమీపంలో ఇప్పటికే కేటాయించిన పర్యాటక స్థలాన్ని జిల్లా టూరిజం శాఖ డిటిసిఓ నరేంద్ర కుమార్ బుధవారం పరిశీలించారు. బోయకొండకు సమీపంలోని గుట్ట కింద ఇప్పటికే 20 ఎకరాల స్థలాన్ని పర్యాటక శాఖకు అప్పగించారు. ఆ స్థలంలో ఏ ఏ పనులు చేపట్టాలి పర్యాటకులను ఆకర్షించే విధంగా చేపట్టాల్సిన పనులపై ఆయన వచ్చి పరిశీలించారు శక్తి స్వరూపిని బోయకొండ గంగమ్మ ఆలయానికి తరలివచ్చే యాత్రికులకు ఆహ్లాదాన్ని అందించే విధంగా పలు కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆయన వివరించారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు గువ్వల రమేష్ రెడ్డి, బోయకొండ సుబ్బు ,సోము, రెడ్డి, అర్జున్ రాయల్, సుదర్శన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రూ.92 లక్షలతో సీసీ రోడ్లకు శంకుస్థాపన

## శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ



**శింగనమల,అక్టోబర్ 08,(రిపబ్లిక్ న్యూస్)**అనంతపురం జిల్లా శింగనమల నియోజకవర్గంలోని అలంకరాయినిపేట గ్రామంలో బుధవారం సీసీ రోడ్స్ ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అనంతపురం ఎంపీ అంబిక లక్ష్మీనారాయణ, శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ, మడకశిర శాసనసభ్యులు ఎంఎస్.రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, ఏడిసిసి బ్యాంక్ చైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి, రాష్ట్ర టిడిపి కమిటీ అధికార ప్రతినిధి ఆలం నరసనాయుడు, శింగనమల మార్కెట్ యార్డ్ చైర్మన్ దండు శ్రీనివాసులు, స్థానిక నాయకులు, అధికారులు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.గ్రామ నివాసి అయిన మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్.రాజు ఆధ్వర్యంలో రూ.92 లక్షల వ్యయంతో చేపట్టే పలు అభివృద్ధి పనులకు కలిసి శంకుస్థాపన చేయడం జరిగింది. ఎన్నికల సమయంలో గ్రామస్థులు తెలిపిన సమస్యలను పరిష్కరించే దిశగా కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని గర్వంగా చెబుతున్నాను. మారుమూల గ్రామమైన అలంకరాయినిపేటకి ఇంత పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి, విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ కి, అలాగే అభివృద్ధి కార్యక్రమాలకు అండగా నిలిచిన మడకశిర ఎమ్మెల్యేకి ఎంపీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా అలంకరాయినిపేట గ్రామంలో మంచినీటి సౌకర్యాలు ఎంపీ నిధుల ద్వారా కల్పిస్తానని హామీ ఇచ్చామన్నారు. సిసి రోడ్లు, డ్రైనేజ్ వ్యవస్థ, బస్సు షెల్టర్, వాటర్ ప్లాంట్, వాటర్ ట్యాంక్ వంటి ప్రజా అవసరాల పనులు గ్రామ ప్రజలకు ఎంతో మేలు చేస్తాయని నమ్ముతున్నానన్నారు. గ్రామ అభివృద్ధి ప్రజా సౌఖ్యం ఇదే కూటమి ప్రభుత్వ ధ్యేయమన్నారు.

# సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ పై అవగాహన



**చౌడేపల్లి అక్టోబరు 08 రిపబ్లిక్ న్యూస్**
సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ పై స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన సూపర్ జీఎస్టీ 2.0 లో ఎలాంటి వస్తువులు ధరలు తగ్గాయి అన్న అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అదేవిధంగా సూపర్ జీఎస్టీ సూపర్ సేల్స్ పై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు అందులో గెలుపొందిన వారికి ప్రోత్సాహక బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ఎంపీడీవో అహమ్మద్, ప్రిన్సిపాల్ జయప్రకాష్, జీఎస్టీవో నోడల్ ఆఫీసర్ కృష్ణమూర్తి ,అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రముఖుల పర్యటనకు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు

## -అడిషనల్ డీజీ మధుసూధన్ రెడ్డి





**ఓర్వకల్లు ప్రతినిధి, అక్టోబర్ 8, (రిపబ్లిక్ న్యూస్)** కర్నూలు జిల్లాఓర్వకల్లు మండలం నన్నూరు గ్రామం నంద్యాల రోడ్డు రాగమయుర్లోఈ నెల 16న ప్రధాని మోదీ కర్నూలు పర్యటనను దృష్టిలో ఉంచుకుని భద్రతా ఏర్పాట్లపై అడిషనల్ డీజీ మధుసూధన్ రెడ్డి ఐపీఎస్ సమీక్ష నిర్వహించారు. ఓర్వకల్లు ఎయిర్‌పోర్ట్ సమీపంలోని ఏరో వన్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన ఈ సమావేశంలో, రూట్ మ్యాప్, డ్రోన్ కెమెరాల ద్వారా ఏర్పాట్లను పరిశీలించారు.అధికారులకు పకడ్బందీ భద్రత ఏర్పాట్ల సూచనలు ఇచ్చారు. కానిస్టేబుల్ స్థాయి నుండి ఉన్నతాధికారులకే బందోబస్తు బాధ్యతలు అప్పగించాలని ఆదేశించారు.ఈ సమీక్షలో ఐజీ శ్రీకాంత్, డీఐజీలు కోయ ప్రవీణ్, సెంథిల్ కుమార్, ఎస్పీ విక్రాంత్ పాటిల్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం పర్యటన ఏర్పాట్లు పరిశీలిస్తున్న మంత్రి టీజీ భరత్





**ఓర్వకల్లు ప్రతినిధి, అక్టోబర్ 8, (రిపబ్లిక్ న్యూస్)**
బుధవారం నాడు ఓర్వకల్ మండలం నన్నూరు గ్రామంకర్నూలు జిల్లాలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పర్యటన నేపథ్యంలో బుధవారం నన్నూరు టోల్‌గేట్ సమీపంలోని రాగమయూరి వద్ద ఏర్పాటు చేస్తున్న పార్కింగ్, హెలిప్యాడ్, సభా ప్రాంగణాన్ని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ పరిశీలించారు. ఆయనతో పాటు సీఎం ప్రోగ్రాం కో ఆర్డినేటర్ మంతెన సత్యనారాయణ, ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల రాష్ట్ర క్రికెట్ ఛాంపియన్ చిత్తూరు

## రన్నరప్ గా పశ్చిమగోదావరి జట్టు







**అనంతపురం క్రీడలు, అక్టోబర్ 07,(రిపబ్లిక్ న్యూస్):**
నగరంలోని ఆర్డిటి మైదానంలో గత నాలుగు రోజులుగా జేశాప్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి జర్నలిస్టుల క్రికెట్ టోర్నీలో సెమీఫైనల్స్ పోటీలు నిర్వహించారు. అనంతపురంలో జరిగిన క్రికెట్ పోటీల్లో బుధవారం చిత్తూరు జట్టు విజేతగా నిలిచింది. పశ్చిమగోదావరి జట్టుపై మూడు పరుగుల తేడాతో గెలిచి ట్రోఫీని అందుకుంది. ఫైనల్స్ లో పశ్చిమ గోదావరి వర్సెస్ చిత్తూరు జట్లు తలబడ్డాయి. పశ్చిమగోదావరి జట్టు 166 పరుగులు చేయగా... అనంతరం బ్యాటింగ్ చేసిన చిత్తూరు జట్టు 88 పరుగులు ఉన్న సమయంలో వర్షం పడడంతో డక్వర్త్ లూయిస్ ప్రకారం చిత్తూరు జట్టు మూడు పరుగుల తేడాతో విజయం సాధించినట్లు ఎంపైర్లు ప్రకటించారు. అంతకుముందు జిల్లా పరిషత్ చైర్పర్సన్ బోయగిరిజమ్మ టాస్ వేశారు. టాస్ గెలిచిన చిత్తూరు జిల్లా ఫీల్డింగ్ ఎంచుకుంది. నెల్లూరు జట్టు బ్యాటింగ్ ప్రారంభించింది. అనంతపురం వేదికగా రాష్ట్రస్థాయి జర్నలిస్టుల క్రికెట్ లీగ్ పోటీలను జే శాప్ ఆధ్వర్యంలో నిర్వహించడం అభినందనీయమని పలువురు ప్రజా ప్రతినిధులు పేర్కొన్నారు. ఆర్డిటి రాయలసీమ క్రీడా మైదానంలో బుధవారం రాష్ట్రస్థాయి జర్నలిస్టుల క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమంలో ఎమ్మెల్యేలు అమిలినేని సురేంద్రబాబు, ఎంఎస్ రాజు, పల్లె సింధూర రెడ్డి, బండారు శ్రావణి శ్రీ, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, జెసి అస్మిత్ రెడ్డి, జిల్లా పరిషత్ చైర్పర్సన్ బోయగిరిజమ్మ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనంతపురం వేదికగా జే శాప్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి జర్నలిస్టుల క్రికెట్ లీగ్ పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా విజేతగా నిలిచిన చిత్తూరు జట్టుకు,రన్నర్స్ పశ్చిమగోదావరి జట్టుకు ట్రోఫీలు, ప్రథమ బహుమతి లక్ష రూపాయలు, ద్వితీయ బహుమతి 50వేల రూపాయలు చెక్కులను అందజేశారు.ఈ కార్యక్రమంలో జే శాప్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విజయ్ కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి జగదీష్, జిల్లా అధ్యక్షులు కోనంకి రవితేజ, కమిటీ సభ్యులు కుళ్లాయప్ప, దండు శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# అధైర్య పడొద్దు... అండగా ఉంటాం..!

## మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి



**అనంతపురం రాప్తాడు, అక్టోబర్ 08,(రిపబ్లిక్ న్యూస్):**
రాప్తాడు గ్రామానికి చెందిన వై.యస్.ఆర్.సిపి సీనియర్ నాయకుడు సాకే నాగన్న అనారోగ్యంతో మృతి చెందాడు. స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి రాప్తాడు గ్రామానికి చేరుకుని వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే రాప్తాడుకు చెందిన తలారి గిరీష్ కుమార్ పండమేరు వంకలోకి ఈతకు వెళ్లి మృతి చెందాడు. మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించాడు. అదేవిధంగా బుక్కచెర్ల గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ మధుసూదన్ రెడ్డి గత రోజులు క్రితం ద్విచక్ర వాహనం అదుపుతప్పి కింద పడడంతో చేతికి గాయమైంది. ఇంటి దగ్గర విశ్రాంతి తీసుకుంటున్న మధుసూదన్ రెడ్డిని గారిని పరామర్శించి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధర్య పడొద్దుని అండగా ఉంటామని మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గం సమన్వయకర్త తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి వారికి భరోసా కల్పించారు.

# రాష్ట్రంలో నారావారి కల్తీ మద్యం..!





**అనంతపురం క్లాక్ టవర్, అక్టోబర్ 08,(రిపబ్లిక్ న్యూస్):**
కల్తీ మద్యం అరికట్టాలని డిమాండ్ చేస్తూ అనంతపురంలోని డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కార్యాలయం ఎదుట వైసీపీ యువజన, మహిళా విభాగం ఆధ్వర్యంలో బుధవారం నిరసన చేపట్టారు. అనంతరం మద్యం బాటిళ్లను కార్యాలయం ఎదుట పగులగొట్టి కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా యువత, మహిళలు నినాదాలు చేశారు. రాష్ట్రంలో నారా వారి కల్తీ మద్యం రాజ్యమేలుతోందనీ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్నారన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏ పల్లెలో చూసినా బెల్ట్‌షాపులు దర్శన మిస్తున్నాయన్నారు. అధికారుల ప్రోత్సాహంతో మద్యం దుకాణదారులు రెచ్చిపోతున్నారనీ.. వైఎస్ జగన్ హయాంలో వేలాది బెల్ట్‌షాపులను తొలగించారన్నారు. ప్రభుత్వమే మద్యం దుకాణాలు నిర్వహించడంతో రాష్ట్ర ప్రభుత్వానికి ఆదాయం వచ్చింది. అయితే చంద్రబాబు అధికారంలోకి వచ్చాక ఎమ్మెల్యేలు సిండికేట్ కింగ్‌లుగా మారిపోయి..రాష్ట్ర వ్యాప్తంగా కల్తీ మద్యం సరఫరా జరుగుతోందన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా మద్యం షాపులన్నీ అధికార పార్టీ నేతలవే అని కూటమి ప్రభుత్వ తీరుపై యువజన విభాగం అనంతపురం జిల్లా అధ్యక్షుడు సాకే చంద్రశేఖర్, మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు శ్రీదేవి మండిపడ్డారు.ఎక్సైజ్ అధికారులు తనిఖీలు చేసి అరికట్టాలి. ములకలచెరువులో కల్తీ మద్యం తయారీదారులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. లేనిపక్షంలో కల్తీ మద్యంపై పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. అనంతరం ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ నాగమద్దయ్యకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పెనకచర్ల చంద్రశేఖర్, వైయస్సార్ శ్రేణులు, మహిళలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వైసిపి నాయకుడు కురువ హనుమంతు పార్థివ దేహానికి నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే





**ఓర్వకల్ ప్రతినిధి, అక్టోబర్ 8, (రిపబ్లిక్ న్యూస్)** బుధవారం నాడు కల్లూరు మండలం : పర్ల గ్రామంలో వైఎస్ఆర్సీపీ నాయకులు కురువ హనుమంతు అనారోగ్యం కారణంగా మరణించారు. ఈ విషయం తెలుసుకున్న పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి పర్ల గ్రామంలోని వారి నివాసానికి వెళ్ళి పార్థివ దేహానికి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు

# సూపర్ జీఎస్టీపై అవగాహన అవసరం






**మహానంది, అక్టోబర్7,( రిపబ్లిక్ న్యూస్):**రాష్ట్ర ప్రభుత్వం తగ్గించిన సూపర్ జిఎస్టి సూపర్ సేవింగ్స్ పై ప్రజల్లో విస్తృత ప్రచారం నిర్వహించాలని కేసీ కెనాల్ ప్రాజెక్టు చైర్మన్ బన్నూరు రామలింగారెడ్డి తెలిపారు. బుధవారం మహానంది మండలం ఆర్ఎస్ గాజులపల్లె గ్రామంలో సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్ కార్యక్రమాన్ని సర్పంచ్ అస్లాం భాష ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం ర్యాలీ నిర్వహించి ఇంటింటికి కరపత్రాలను పంపించేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూపర్ సిక్స్' పథకాల మాదిరిగానే ఈ 'సూపర్ జీఎస్టీ' కూడా ప్రజలకు ఎంతో మేలు చేస్తుందన్నారు. ఎలక్ట్రానిక్ వస్తువులు, నిత్యవసర సరుకులపై కూటమి ప్రభుత్వం జీఎస్టీని తగ్గించి ప్రజలపై పడే ఆర్థిక భారాన్ని తగ్గించిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ట్రాక్టర్లు, విడిభాగాలకు, పంట రక్షణ, పోషణకు సంబంధించిన ఉపకరణాలకు, అత్యాధునిక వ్యవసాయ పరికరాలకు జీఎస్టీ భారీగా తగ్గింపు చేసినందున సాగు ఖర్చు తగ్గుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు బుడ్డారెడ్డి యశస్విని, టీడీపీ మండల కన్వీనర్ కంచర్ల శివ శంకర్ చౌదరి, టిడిపి నాయకులు శ్రీనివాసులు, రమణ, ఆత్మకూరు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ లాలమ్మ,పొదుపు మహిళలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఆటోను ఢీకొట్టిన కారు

## - నలుగురికి గాయాలు

## - మానవత్వం చాటుకున్న ఎస్సై రామ్మోహన్ రెడ్డి





**మహానంది, అక్టోబర్ 8,( రిపబ్లిక్ న్యూస్):**
తిమ్మాపురం నుంచి నంద్యాల వెళ్తున్న ఆటోను బుక్కాపురం మలుపు వద్ద వెనుక నుంచి వస్తున్న కారు ఓవర్ టేక్ చేసే క్రమంలో ప్రమాదం జరిగింది. ఎదురుగా వస్తున్న కారును తప్పించబోయి, ఆటోను వెనుక నుంచి కారు బలంగా ఢీకొట్టింది. ఈ సంఘటనలో అబ్బీపురం, పుట్టుపల్లె గ్రామాల్లో ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న రాఘవేంద్రమ్మ, ఉమామహేశ్వరమ్మ లతో పాటు ఆటోలో ఉన్న జయరాముడు, డ్రైవర్ బాలస్వామి గాయపడ్డారు. నంద్యాల నుంచి మహానందికి వస్తున్న మహానంది ఎస్ఐ రామ్మోహన్ రెడ్డి స్వయంగా తన వాహనంలో క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం అందరూ బాగున్నట్లు వైద్యులు తెలిపారు.

# రేపు సంగారెడ్డి స్థానిక సంస్థల నోటిఫికేషన్

## జిల్లా కలెక్టర్ ప్రావిణ్య



**సంగారెడ్డి జిల్లా స్టాపర్, అక్టోబర్ 8 ప్రజా రిపబ్లిక్ న్యూస్**
సంగారెడ్డి జిల్లాలో 12 జెడ్పిటిసి, 129 ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికల నోటిఫికేషన్ గురువారం విడుదల చేయనున్నట్లు కలెక్టర్ ప్రావిణ్య బుధవారం తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నామని, నామినేషన్ల స్వీకరణకు సన్నద్ధమవుతున్నామని పేర్కొన్నారు. ఇప్పటికే ఆర్ వో, ఏ ఆర్ ఓ లకు శిక్షణ పూర్తయిందని వివరించారు.

# ప్రమాద రహిత ప్రయాణం సురక్షితం

## -డిఎస్పి రామాంజీనాయక్





**నంద్యాల క్రైం, అక్టోబర్ 8, (రిపబ్లిక్ న్యూస్):** ప్రమాద రహిత ప్రయాణం సురక్షితం.. ప్రమాద రహితంగా ప్రయాణం చేసి సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని ఆత్మకూరు డిఎస్పి రామాంజీనాయక్ పిలుపునిచ్చారు. మీ గమ్యం ఆనందం కావాలి అంతం కాదు హెల్మెట్ ధరించండి అతివేగం తగ్గించండి అంటూ ప్రయాణికులకు ప్రజలకు బుధవారం ఆత్మకూరు సభ్యులు పోలీసులు విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించారు. కర్నూల్ రేంజ్ డీఐజీ కోయ ప్రవీణ్ నంద్యాల జిల్లా పోలీస్ సూపర్డెంట్ సునీల్ షేరాన్ ఆదేశాల మేరకు రోడ్డు ప్రమాదాల నివారణ పై ప్రజలకు వాహనచోదకులకు అవగాహన కల్పించారు కార్యక్రమంలో ఆత్మకూరు యుపిఎస్ సీఐ సురేష్ కుమార్ రెడ్డి, పట్టణ సీఐ రాము ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆత్మకూరు డిఎస్పి రామాంజీనాయక్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ సహకరించి సీట్ బెల్టు హెల్మెట్ ధరించాలన్నారు అతివేగం అన్ని ప్రమాదాలకు ప్రధాన కారణం అన్నారు. ఇంటిదగ్గర మన కుటుంబ సభ్యులు మన కోసం నిరీక్షిస్తుంటారన్న విషయాన్ని మనసులో ఉంచుకొని డ్రైవర్లు వాహన చోదకులు సురక్షితంగా ప్రయాణం చేసి ఆనందంగా ఇల్లు చేరాలన్నారు. అలాగే మద్యం సేవించి వాహనాలు నడపడం నేరమన్నారు. మద్యం సేవించి వాహనం నడపడం ద్వారా స్వయంగా ప్రమాదానికి గురవడమే కాకుండా మరికొందరిని ప్రమాదానికి గురి చేసే అవకాశం ఉందన్నారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను పాటించి ప్రమాదాలకు దూరంగా ఉండాలని డిఎస్పి నాయక్ హితవు పలికారు.

# డోన్ పట్టణ కేంద్రంలోని వైష్ణవి జూనియర్ కళాశాల నందు డ్రగ్స్ వద్దు బ్రో కార్యక్రమం

## మాదకద్రవ్యాల నివారణకు కృషి చేద్దాం.. సురక్షితమైన సమాజాన్ని నిర్మిద్దాం






**నంద్యాల క్రైం, అక్టోబర్ 8, (రిపబ్లిక్ న్యూస్):** జిల్లాలోని పరిధిలోని డోన్ టౌన్ లో నీ వైష్ణవి కాలేజీ నందు డోన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంతియాజ్ భాష గ ఆధ్వర్యంలో బుధవారం విద్యార్థులకు " డ్రగ్స్ వద్దు బ్రో" కార్యక్రమము నిర్వహించడమైనది. ఈ కార్యక్రమములో డోన్ టౌన్ పట్టణ సిఐ ఇంతియాజ్ భాష మాట్లాడుతూ విద్యార్థులు గంజాయి ఇతర మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని గంజాయి మత్తు మిమ్మల్ని మీ కుటుంబాన్ని నాశనం చేస్తుందని, వాటి వలన కలిగే అనర్థాలపై అదృశ్యమాధ్యమం ద్వారా విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది. మాదకద్రవ్యాల సమాచారం ఏదైనా ఉన్న ఈగల్ టోల్ ఫ్రీ నెంబర్ 1972 కు తెలియజేయాలని తెలిపిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. అనంతరం ప్రస్తుతం సమాజంలో జరుగుతున్న సైబర్ క్రైమ్ నేరాల గురించి అవగాహన కల్పిస్తూ సామాజిక మాధ్యమాలపై స్వీయ నియంత్రణ, అప్రమత్తత కలిగి ఉండడం వలన సైబర్ క్రైమ్ నేరాలను నియంత్రించవచ్చునని తెలియజేశారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణకు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా రోడ్డు భద్రత ట్రాఫిక్ నిబంధనలు పాటించి సురక్షితంగా గమ్యం చేరాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డోన్ టౌన్ పట్టణ సిఐ ఇంతియాజ్ భాష, ఈగల్ టీం సిబ్బంది ప్రసాద్, మనోహర్, శక్తి టీం లక్ష్మీ పాల్గొన్నారు.

# విలువలతో కూడిన విద్య విద్యార్థులకు అవసరం.

## విద్యకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెద్ద పీఠ.

## కేంద్రీయ విద్యాలయంలో సీటు వచ్చిందంటే అదృష్టవంతులు- నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.లి

**నంద్యాల బ్యూరో, అక్టోబర్ 7,(రిపబ్లిక్ న్యూస్):** నేటి తరం విద్యార్థులకు భారతీయ సంస్కృతీ, సంప్రదాయ విలువలతో కూడిన విద్య ఎంతో అవసరం అని, కేంద్రీయ విద్యాలయంలో చదువుకునేందుకు సీటు వచ్చిందంటే వారి పిల్లలు అదృష్ట వంతులని, కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం విద్యకు మొదటి ప్రాధాన్యత ఇస్తూ అవసరమైన నిధులు కూడా అందిస్తుందని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు.బుధవారం నంద్యాల జిల్లా డోన్ పట్టణంలో నూతన కేంద్రీయ విద్యాలయ తరగతులను ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ప్రారంభించారు.ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులను ఉద్దేశించి ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యపట్ల ప్రత్యేక దృష్టి పెట్టి ముందుకు తీసుకెళు తున్నారని, కేంద్ర ప్రభుత్వం ద్వారా విద్యకు అధిక నిధులు రాబట్టేందుకు కృషి చేస్తున్నారని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి వివరించారు.ఎక్కడ సమస్య ఉన్నా అక్కడికి ప్రిన్సిపాల్ ను బదిలీ చేసి ఆ మంచి కార్యక్రమం పూర్తి చేసేలా ప్రభుత్వం బాధ్యత అప్పగిస్తుందని, మూడు సమస్యలు తొలగించి నాల్గవ బాధ్యత డోన్ కేంద్రీయ విద్యాలయం అప్పగించడంతో ఎన్నో సమస్యలు ఉన్నా తక్కువ సమయంలో వాటిని పూర్తి చేసి నేడు డోన్ పట్టణంలో కేంద్రీయ విద్యాలయం తరగతులు ప్రారంభం కావడానికి శ్రమించిన ప్రిన్సిపాల్ ఎం. మాలిక్ ను ప్రత్యేకంగా అభినందిస్తున్నానని ఎంపీ డాక్టర్ బైరెడ్డి అనడంతో హార్షధ్వనాలు మోగాయి.ఎవరో తెచ్చింది కాదని, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు ఎక్కవగా ఉన్న చోట, ప్రతి జిల్లా కేంద్రంలో కేంద్ర ప్రభుత్వం కేంద్రీయ విద్యాలయం



ఏర్పాటు చేస్తుందని, అందులో భాగంగానే నంద్యాలలో ఏర్పాటు చేయాల్సిన ఈ విద్యాలయం డోన్ లో ఏర్పాటు చేయడం జరిగిందని, జిల్లా కేంద్రం నంద్యాలలో కూడా కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు అధికంగా ఉండడంతో మరో కేంద్రీయ విద్యాలయం ఏర్పాటు చేయాలని తాను కేంద్ర ప్రభుత్వంను కోరగా మంజూరుకు అంగీకారం తెలిపినట్లు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి తెలిపారు.కేంద్రీయ విద్యాలయంలో చదువుకునేందుకు చాలా పోటీ ఉందని, ఇక్కడ సీటు వచ్చిందంటే మీ పిల్లలు ఎంతో అదృష్టవంతులని, వారు ఇక సెటిల్ అయినట్లేనని, తల్లిదండ్రులు నిచ్చింతగా ఉండొచ్చాన్నారు. దేశ వ్యాప్తంగా ఒకే సిలబస్ తో ఇక్కడ విద్య అందుతుందని, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు బదిలీ అయ్యేప్పుడు విద్యార్థుల చదువులకు ఎలాంటి ఆటంకం కలుగకుండా ఒకే సిలబస్ తో కేంద్రీయ విద్యాలయంలో విద్యాబోధన ఉంటుందనీ, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలకు మొదటి ప్రాధాన్యత ఇక్కడ ఉంటుందన్నారు. హిందీ చదవడం, వ్రాయడం నేర్చుకున్న విద్యార్థులు దేశంలో ఎక్కడైనా రానించగలరని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు.

తాను పార్లమెంటరీ విద్యా సలహా కమిటీ సభ్యురాలుగా ఉన్నానని, ఈ అవకాశం ఉపయోగించుకొని రాష్ట్రానికి, నంద్యాల జిల్లాకు కేంద్ర ప్రభుత్వం ద్వారా విద్యకు ఎక్కువ నిధులు రాబట్టేందుకు కృషి చేస్తానన్నారు.డోన్ కేంద్రీయ విద్యాలయంలో చదువుకునే విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో రానించాలని, ఏ అవసరం వచ్చిన తనకు ఫోన్ ద్వా%ఱ%రా కలిసి సమస్య పరిష్కారించుకోవాలని, విద్యార్థులందరూ ఉన్నత శిఖరాలు అవరోధించాలని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి విద్యార్థులను దీవించారు. ఈ కార్యక్రమంలో డోన్ ఆర్ డి ఓ కె. పి. నరసింహులు, డోన్ అర్బన్ సి ఐ ఇర్ఫాన్, అధ్యాపకులు పాల్గొన్నారు.

# అడవుల సంరక్షణ ద్వారా మానవ మనుగడ




**మహానంది, అక్టోబర్ 8, (రిపబ్లిక్ న్యూస్)**అడవుల సంరక్షణ ద్వారా మానవ మనుగడ సాధ్యం అవుతుందని అటవీ శాఖ మహానంది డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ హైమావతి తెలిపారు. వన్యప్రాణి వారోత్సవాల సందర్భంగా మహానందిలో బుధవారం ర్యాలీ నిర్వహించి మానవహారం చేపట్టారు. డీఆర్ఓ హైమావతి మాట్లాడుతూ.. వన్యప్రాణుల సంరక్షణ అందరి బాధ్యత అన్నారు. కార్యక్రమంలో ఎఫ్ఎస్ఓ రామకృష్ణ, అటవీ శాఖ బీట్ ఆఫీసర్లు ప్రతాప్, శ్రీనివాసులు, పరమేశ్వరి పాల్గొన్నారు.

# శ్రీశైలం దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యులు మేడా మురళీధర్ కు ఘన సన్మానం.



**నంద్యాల బ్యూరో, అక్టోబర్ 7, (రిపబ్లిక్ బ్యూరో):**బీజేపీ నేత మేడా మురళీధర్ శ్రీశైలం దేవస్థానం పాలక మండలి సభ్యులుగా నియమితులైన సందర్భాన్ని పురస్కరించుకుని నంద్యాల నాయి బ్రాహ్మణులు ఘనంగా సన్మానించి శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఏపీ నాయి బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, త్యాగరాజు స్వామి దేవస్థానం చైర్మన్ ఊడుమాల్పూరం మల్లుగాళ్ళ సుబ్బరాయుడు మాట్లాడుతూ మేడా మురళీధర్ శ్రీశైలం దేవస్థానం ఆలయ అభివృద్ధికి తోడ్పడాలని, మంచి పేరు ప్రఖ్యాతలు గడించి మన నంద్యాలకు వన్నె తేవాలని ఆకాంక్షించారు. గతంలో నా ధర్మపత్ని ఊడుమాల్పూరం విజయ లక్ష్మీ కూడా శ్రీశైలం దేవస్థానం పాలక మండలి సభ్యురాలుగా పనిచేశారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అనంతరం నాయి బ్రాహ్మణ మిత్రులు శీనయ్య ట్రేజరర్, వెంకట్ (బీజేపీ), జానకి రాముడు లు దుశాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించి శు భాకాంక్షలు తెలిపారు.అలాగే ఈనెల 18న శ్రీ ధన్వంతరి మహర్షి జయంతిని పురస్కరించుకొని నంద్యాల శ్రీ త్యాగరాజ స్వామి దేవాలయం నందు ప్రతి సంవత్సరం నిర్వహించే నాదస్వరం విద్వాంసులకు, అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు, ధన్వంతరి వైద్యులకు, వచ్చిన అతిథులకు గౌరవ సన్మానం మరియు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన వలసిందిగా ప్రత్యేకంగా ఆహ్వానించారు

# లక్ష్మాపురం సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ ను పరిశీలించిన ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.

## ఎస్ ఎస్ ట్యాంక్ కాంట్రాక్టర్ పై ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ఆగ్రహం.



**నంద్యాల బ్యూరో, అక్టోబర్ 7,(పబ్లిక్ న్యూస్):** కలుషిత నీరు తాగి రోగాల భారినపడితే ఎవరు బాద్యులనీ, సమ్మర్ స్టోరేజ్ ను శుభ్రం కూడా చేయలేరా, చేత గాకపోతే తప్పుకోండి, పనిచేసే వారు వస్తారు అంటూ సంబంధిత కాంట్రాక్టరుపై నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి ఆగ్రహం వ్యక్తం చేశారు.బుధవారం నంద్యాల జిల్లా నందికొట్కూరు నియోజకవర్గం పగిడ్యాల మండలం లక్ష్మా పురం సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ ను ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి పరిశీలించారు.ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ ఈ సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు పగిడ్యాల మండలం, జూపాడుబంగ్లా మండలం గ్రామాలకు, వేసవిలో దాహార్తిని తీర్చేందుకు ప్రభుత్వం నిధులు ఖర్చుపెట్టి ఈ రెండు మండలాల ప్రజలకు అంకితం చేస్తే ప్రజలకు మంచినీళ్ల సదుపాయం కల్పించకుండా నిధులు దుర్వినియోగం చేస్తూ స్టోరేజ్ ట్యాంక్ శుభ్రంగా లేకుండా వాటర్ సరిగా ఫిల్టర్ చేయకుండా పంపిణీ చేస్తే ప్రజలు తీవ్ర అనారోగ్యాలకు గురవుతారని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి హెచ్చరించారు. కాంట్రాక్టర్ తో చర్చించి నీటిని సరిగ్గా శుద్ధి చేసి ప్రజలకు దాహార్తిని తీర్చే విధంగా చర్యలు తీసుకోవాలని ఆర్ డబ్ల్యూ ఎస్ డి ఈ నీ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బుడగ జంగం సిరిగిరి సుజాత, తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు ఎంపీ వెంట పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి పర్యటన సందర్భంగా ఏర్పాట్లు పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్





**ఓర్వకల్లు ప్రతినిధి, అక్టోబర్ 8, (రిపబ్లిక్ న్యూస్)** బుధవారం నాడు ఓర్వకల్ మండలం నన్నూరు గ్రామం నంద్యాల రోడ్డు రాగ మయూరి జిల్లా కలెక్టర్ డా,ఏ, సిరి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఈనెల 16వ తేదీన పర్యటన సందర్భంగా కలెక్టర్,డా,ఏ,సిరిఏర్పాట్లనుపర్యవేక్షిస్తున్నారు

# చింతలయపల్లి గ్రామంలో పల్లెనిద్ర కార్యక్రమం ఏర్పాటు

**గ్రామాలలో అందరూ ఫ్యాక్షన్ కలహాలకు దూరంగా ఉండి శాంతియుతంగా జీవించాలి**

**చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటాం**

**ఆళ్లగడ్డ డీఎస్పీ ప్రమోద్**





**నంద్యాల క్రైం, అక్టోబర్ 8, (రిపబ్లిక్ న్యూస్):** పోలీసులు ప్రజలకు మరింత చేరువై ప్రజల సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలన్న నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షెరాన్ ఆదేశాల మేరకు బుధవారం చింతలయపల్లి గ్రామంలో కొలిమిగుంట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో ఆళ్లగడ్డ డీఎస్పీ ప్రమోద్ సీఐ కొలిమిగుంట్ల మరియు పోలీస్ సిబ్బందితో కలిసి "పల్లె నిద్ర" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు ఫ్యాక్షనిజం వల్ల కలిగే ప్రమాదాలు, ప్రాణ నష్టం, కుటుంబాల వినాశం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ఫ్యాక్షన్ కలహాలకు దూరంగా ఉండి, శాంతియుతంగా జీవించాలనే సూచనలు చేశారు. డీఎస్పీ ప్రమోద్ మాట్లాడుతూ ఎ
గ్రామ సమస్యలు, వర్గ వివాదాలు, ఫ్యాక్షనిజం కారణంగా జరిగే అల్లర్లు, హత్యలు వంటి చర్యల వల్ల వ్యక్తులు మాత్రమే కాకుండా కుటుంబాలూ నష్టపోతాయని హెచ్చరించారు. ఫ్యాక్షన్ సంబంధిత కార్యకలాపాలకు దూరంగా ఉండి, గ్రామంలో సామరస్య వాతావరణాన్ని నెలకొల్పాలని గ్రామ ప్రజలను కోరారు. ఈ సందర్భంగా గ్రామంలోని రౌడీషీటర్లకు మళ్లీ నేర కార్యకలాపాల్లో పాల్గొంటే కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీస్ అధికారులు హెచ్చరించారు.

# అంటరానితనాన్ని పోగొట్టాలి








**మహానంది, అక్టోబర్ 8,( రిపబ్లిక్ న్యూస్):** హిందూ సమాజంలో ఉన్న అంటరానితనాన్ని పోగొట్టాలని ఆర్ఎస్ఎస్ కోరుకుంటుందని రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ఆంధ్రప్రదేశ్ ప్రాంత కార్యకారిణి సభ్యులు దువ్వూరి యుగంధర్ అన్నారు. ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాలను బుధవారం మహానంది క్షేత్ర ప్రాంగణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ సూపరింటెండెంట్ అంబటి శశిధర్ రెడ్డి, నంద్యాల జిల్లా సంఘచాలక్ చిలుకూరి శ్రీనివాస్, మహానంది మండల ఖండ కార్యవాహ లక్కాకుల చిన్న కాశయ్య,ఎనకండ్ల మధు, ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా దువ్వూరి యుగంధర్ మాట్లాడుతూ హిందూ సమాజం అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ భాగస్వాములు అవ్వాలన్నారు. అందరూ స్వదేశీ వస్తువులనే వాడాలని కోరారు. ప్రతి ఒక్కరూ పౌరవిధులు అందరూ పాటించాలన్నారు. హిందుత్వంలో కుటుంబ వ్యవస్థను బలోపేతం చేయాలని సూచించారు. హిందూ బంధువులంతా తరచూ గుడులకు, ఆలయాలకు వెళ్లడం, కలిసి భోజనం చేయడం, మొక్కలు నాటడం లాంటి కార్యక్రమాలను చేపట్టాలని కోరారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com

## రాయికల్ పట్టణంలో రాయల్ రెటీనా వోగ్ పెయింట్ షాప్ ను ప్రారంభించిన జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్





**రాయికల్ పట్టణం,అక్టోబర్ 8, ( రిపబ్లిక్ న్యూస్)** జగిత్యాల్ జిల్లా రాయికల్ పట్టణంలోమాజీ కౌన్సిలర్ శ్రీరాముల సువర్ణ సత్యనారాయణ రాయల్ రెటీనా వోగ్ పెయింట్ షాప్ ను జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ప్రారంభించారు ప్రారంభోత్సవాములో పాల్గొన్నవారు మాజీమంత్రి జీవన్ రెడ్డి మాజీ జిల్లా పరిషత్ అధ్యక్షురాలు దావ వసంత జగిత్యాల్ కాంగ్రెస్ బ్లాక్ అధ్యక్షుడు గోపిరాజ రెడ్డి రాయికల్ మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హనుమాన్లు కౌన్సిలర్లు తూర్గ శ్రీధర్ రెడ్డి రాయికల్ పట్టణ టిఆర్ఎస్ అధ్యక్షుడు ఎలిగేటి అనిల్ రాయికల్ సింగల్ విండో అధ్యక్షులు ఏన్గు మల్లారెడ్డి గన్నె రాజిరెడ్డి బోర్నపల్లి కోల శ్రీనివాస్ సురగంటి రాజిరెడ్డి ఇంతియాజ్ పలు గ్రామాల మాజీ సర్పంచులు అన్ని పార్టీల నాయకులు పాల్గొన్నారు వచ్చిన వారందరికీ ఎమ్మెల్యే సంజయ్ కుమార్ శుభాకాంక్షలు తెలిపారు

# కోరుట్ల 15,వ వార్డు హాజీపుర కాలనీ వాసులకు మెడికవర్ ఉచిత వైద్య శిబిరం

**కోరుట్ల టౌన్, అక్టోబర్ 08 (రిపబ్లిక్ న్యూస్)**

కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో కోరుట్ల పట్టణంలోని 15,వ వార్డు హాజీపుర కాలనీ వాసులకు సినారె కళా భవన్ లో బుధవారం నిర్వహించిన ఉచిత వైద్య శిభిరానికి విశేష స్పందన లభించింది. జనరల్ ఫిజీషియన్ డాక్టర్ లోకేష్ బీరకాయల, ఆర్థోపెడిక్ సర్జన్లు డాక్టర్ డాక్టర్ వేణుగోపాల్, జనరల్ అండ్ లాప్రోస్కోపిక్ సర్జన్ డాక్టర్ అబ్దుల్ వారిస్ ఉస్మానీ 250 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. బీపీ, షుగర్, ఈసీజీ, 02-డి ఎకో పరీక్షలు చేశారు. గుండె జబ్బులు, రోడ్డు ప్రమాదాలు, కీళ్ల వ్యాధులు, సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. మెడికవర్ ఆసుపత్రిలో పండుగలు, సెలవులకు సంబంధం లేకుండా 24 గంటల పాటు వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. మెడికవర్ సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో హాజీపుర 15,వ వార్డు తాజా మాజీ కౌన్సిలర్ ఆడెపు కమల-మధు, పలువురు నాయకులు, ఆసుపత్రి మార్కెటింగ్ మేనేజర్ కోట కర్ణాకర్, దాసరి చంద్రశేఖర్, సాయి తేజ, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.





# తక్షణమే మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి

### దళారి వ్యవస్థ నుండి రైతులను కాపాడాలి - జిల్లా మాజీ జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత

**రాయికల్ పట్టణం,అక్టోబర్ 8, ( రిపబ్లిక్ న్యూస్)**

జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణం లో భారాస నాయకులతో కలిసి మీడియా సమావేశంలో పాల్గొన్న జిల్లా మాజీ జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...

ఆరుగాలం రైతు కష్టపడి పండించిన మొక్క జొన్న పంటను కొనుగోలు చేయకుండ, కొనుగోలు సెంటర్లు ప్రారంభించకుండా రైతులను ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఇబ్బంది పెడుతుంది, కనీసం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసే స్థితిలో ఈ ప్రభుత్వం లేదా...?

ఆనాడు రైతు బాంధవుడు కేసీఆర్ గారు సకాలంలో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి,మద్దతు ధర కల్పించి రైతుకు నష్టం కాకుండా దళారి వ్యవస్థ లేకుండా చివరి గింజ వరకు కొనుగోలు చేసిన ఘనత కేసిఆర్ గారిదే.

అకాల వర్షాలకు తడిచిన మొక్కజొన్న పంటను కూడా ఎలాంటి నిబంధనలు లేకుండా కొనుగోలు చేయాలి.

కాంగ్రెస్ ప్రభుత్వం సకాలంలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకపోవడంతో దళారులకు రైతులు అమ్మడం తో రైతుకు ఒక క్వింటాల్కు 600 నుండి 800 రూపాయల నష్టంతో అమ్ముకుంటున్నాడు. కాబట్టి దీనికి ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించి ఈ నష్టాన్ని కూడా రైతులకు చెల్లించాలని డిమాండ్ చేశారు.

ఆనాడు ఓట్ల కోసం అన్ని పంటలకు మద్దతు ధర మరియు బోనస్ కల్పిస్తానని బోగస్ మాటలు చెప్పి గద్దె ఎక్కిన తర్వాత రైతుకు మొండి చేయి చూపిస్తున్నారు.

వంద రోజుల్లో 6 గ్యారంటీలు అమలు చేస్తా అని చెప్పి 22 నెలలైనా కూడా ఇప్పటికే ఒక్క హామీ కూడా పూర్తిగా అమలు చేయడంలో విఫలమైందని అన్నారు.

ఉచిత బస్సు పథకం పెట్టి బస్సుల సంఖ్య తగ్గించి చార్జీలు పెంచి సామాన్య ప్రజల నడ్డి విరుస్తుంది ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు.

రైతులతో పాటు అన్ని వర్గాల ప్రజలను ఈ ప్రభుత్వం మోసం చేసింది స్థానిక సంస్థల ఎన్నికల్లో ఈ ప్రభుత్వానికి రైతులతో పాటు ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని అన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజలందరు తీవ్రంగా విసిగి పోయినారు మళ్ళీ కేసీఆర్ గారి పాలన కావాలని తెలంగాణ ప్రజలు అంటున్నారు.



జగిత్యాల నియోజకవర్గం లో స్థానిక సంస్థ ఎన్నికల్లో గులాబీ జెండా తప్పకుండా ఎగరడం ఖాయమని అన్నారు.

ప్రభుత్వం వెంటనే స్పందించి కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి రైతును ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో రాయికల్ పట్టణ మరియు మండల అధ్యక్షులు ఎలేటి అనిల్ బర్కం మల్లేష్ కో ఆర్డినేటర్ తురగ శ్రీధర్ రెడ్డి మాజీ కౌన్సిలర్ సాయి కుమార్ మహేష్ గౌడ్ మహేందర్ మాజీ కో ఆప్షన్ సోహెల్ మాజీ ఎంపీటీసీ రాజేందర్ గౌడ్ నాయకులు రామచంద్రం వినోద్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకుడిని పరామర్శించిన సుజిత్ రావు

**కోరుట్ల టౌన్, అక్టోబర్ 08 (రిపబ్లిక్ న్యూస్)**



కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ అధ్యక్షులు ఎండి రజీ సోదరుడు మరణించగా, టీపీసీసీ డెలిగేట్ సుజిత్ రావు బుధవారం వారి భౌతిక కాయానికి నివాళులు అర్పించి, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. సుజిత్ రావు వెంట మెట్పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్, మెట్ పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబ్బుదిన్ పాషా, మల్లాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్ముల చిన్నారెడ్డి, కోరుట్ల పట్టణ ఎన్ఎస్యూఐ అధ్యక్షులు షేక్ అమీర్, వెంకట గిరి, నాయకులు ఫైసల్, సుజ్జి తదితరులు ఉన్నారు.

# పరామర్శ



**రాయికల్ పట్టణం,అక్టోబర్ 8, ( రిపబ్లిక్ న్యూస్)**

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం ఆలూరు గ్రామ నాయకులు నూతిపెల్లి భీమరాజం గారు ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ గారు.వెంట రవీందర్ రావు, పాక్స్ చైర్మన్ రాజీరెడ్డి,భాస్కర్ రావు, వినోద్ రావు, సురేందర్ రెడ్డి, ఎల్ రాజన్న, జీవన్ రెడ్డి, సురేష్ తదితరులు ఉన్నారు.

# రక్తదానం చేసిన కలమాడుగు తిరుపతి

### రక్తదానం చేయండి ప్రాణాలు కాపాడండి

### -రాయికల్ రుద్రసేనా యూత్





**రాయికల్ పట్టణం,అక్టోబర్ 8, ( రిపబ్లిక్ న్యూస్)**


జగిత్యాల్ జిల్లా మేడిపల్లి మండలానికి చెందిన మహిళా తీవ్రజ్వరం తో జగిత్యాల లోని ఓ ప్రైవేట్ అస్పత్రిలో చేరాగా రక్తం తక్కువ ఉందని %O%"పాజిటివ్ రక్తం అవసరం అని చెప్పడం తో రుద్ర సేన యూత్ రాయికల్ వారిని సంప్రదించగా వెంటనే గోసంగి రాష్ట్ర అధికార ప్రతినిధి కలమడుగు తిరుపతి రక్త దానం చేసి ఆదుకున్నారురుద్ర సేన యూత్ సభ్యులు గివ్ బ్లడ్ గివ్ హెూప్ అని దీని అర్ధం ఏమిటంటే రక్తం మనందరిలోనే వుండే మనందరిని కలుపుతుంది రక్తదానం చేయడం ద్వారా సాటి మనిషి ప్రాణాలకు మనం విలువ ఇస్తున్నామని ఆపదలో ఉన్నవారి ప్రాణాల్ని కాపాడడానికి మేం సంసిద్ధమే నే సందేశం ద్వారా తోటివారిలో నమ్మకం పెంచలన్నది బ్లడ్ డొనేషన్ ద్వారా రక్తాన్ని ఇస్తే తోటి వారికి నమ్మకాన్ని ఇచ్చినట్టే.... వాళ్ల ప్రాణానికి మన ప్రాణాన్ని అడ్డువేస్తామన్న భరోసాని నింపినట్టే అన్నది వారి ఆంతర్యం రాయికల్ రుద్రసేన యూత్ సభ్యులను పట్టణ ప్రజలు అభినందిస్తున్నారు

# రాయికల్ జడ్పిటిసిగా పలు పార్టీలు అభ్యర్థుల కొరకు వేట.

### - పోటీలో ఉండే అభ్యర్థికి దనబలము ముఖ్యమే ?







**రాయికల్ పట్టణం,అక్టోబర్ 8, ( రిపబ్లిక్ న్యూస్)**

జగిత్యాల్ జిల్లా రాయికల్ జడ్పిటిసిగా పలు పార్టీల నాయకులు ఆ పార్టీల అభ్యర్థిగా కావాలని ముమ్మరంగా ప్రయత్నం చేస్తున్నారు రాష్ట్రంలో అధికారంలో ఉన్న రేవంత్ సర్కార్ గెలిచే గుర్రాలను ఎంపిక చేయాలని ఒక్కో జెడ్పి స్థానానికి ముగ్గురు నాయకులు చొప్పున కాంగ్రెస్ కార్యకర్తలు ఎంపిక చేయాలని పార్టీ అధిష్టానవర్గం ఆదేశించిందని తెలుసు రాయికల్ జెడ్పిటిసిగా జీవన్రెడ్డికి అనుమయూనీగా పేరున్న జగిత్యాల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గోపిరాజ రెడ్డి పేరు ప్రధానంగా వినిపించిన కాంగ్రెస్ పార్టీలో ఉన్న మండలనాయకులు తంగెళ్ల రమేష్ను రంగంలోకి దించాలని కాంగ్రెస్ అధిష్టానానికి జీవన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు కానీ జీవన్ రెడ్డికి మాత్రం గోపి రాజిరెడ్డికి కాంగ్రెస్ టికెట్ ఇస్తే గెలిచే అవకాశం ఉందని అన్ని గ్రామాల ప్రజలతో సంబంధాలున్నయని జీవన్ రెడ్డి అనుకుంటున్నాదు ఏదిఏమైనా ఇద్దరు అభ్యర్థులేకాకుండామూడో అభ్యర్థి తెరపైకి వచ్చే అవకాశాలు కూడాఉన్నాయిఅని రాజకీయ విశ్లేషకులు అనుకుంటున్నారు ఎట్టి పరిస్థితుల్లో కాంగ్రెస్ రాయికల్ జడ్పిటిసిగా గెలవాలని ఆ పార్టీ అధిష్టానం ఆలోచిస్తుంది ఇదిఇలా ఉండగా జోడు గుర్రాలపై స్వారీ చేస్తున్న జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ వర్గానికిచెందిన బోర్నపల్లి

కోల శ్రీనివాస్ పేరు వినపడుతున్న రాయికల్ మాజీ మున్సిపల్చైర్మన్ హనుమాన్లు పైఆశలు పెంచుకున్న సంజయ్ కుమార్ మరి ఎవరి వైపుమొగ్గు చూపుతారు అని రాజకీయ పరిశీలకులు అనుకుంటున్నారు పోతే బలమైన పార్టీ క్యాడర్ తో ముందున్న బిఆర్ఎస్ పార్టీ వైపు నుండి రాయికల్ పట్టణ టిఆర్ఎస్ అధ్యక్షుడు ఎలిగేటి అనిల్ కుమార్ను ముందు నుంచి రెండు గుర్రాలపై సవారిచేస్తున్న మోరా హనుమాన్లుకూ సీటు ఇచ్చే ఆలోచనలో బి ర్ ఎస్ పార్టీ ఉంది ఎందుకంటే “”సంజయ్ కుమార్ అన్నట్టు నేను కాంగ్రెస్ పార్టీలో చేరలేదు బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా ఇవ్వలేనని”” అలాగే “”మొర హనుమా%శీ%డ్లు కూడా బిఆర్ఎస్ కు రాజీనామా చేయలే కాంగ్రెస్ పార్టీ లో చేరాలే”” అనే ఆలోచనలో ఉన్నారు అలాగే మోర హన్మాండ్లుకూ ఎలిగేటి అనిల్ అను మోర హన్మాండ్ల మాట కాదు అనకుండా ఆయనే గెలుపు పూర్తిగా కృషి చేయగలడు

రాయికల్ మండలంలో యువత చేతిలో ఉన్న బిజెపి పార్టీ ఎన్నికల్లో పూర్తి కీలకంగా మారనుంది ఆ పార్టీనుండి పోటీకి చిలకమర్రి మదన్మోహన్ బోగ శ్రావణి అన్న వేనీ వేణు గాజే%శీ%గి అశోక్ ఇందులో ఎవరికి అభ్యర్థిని పార్టీ అధిష్టానం ఖరారు చేసిన ఉమ్మడిగా పార్టీ విజయానికి కృషి చేస్తారని అనుకుంటున్నారు ఏది ఏమైనా యువత మాత్రం బిజెపి పక్షాన ఉన్నట్టు కొట్టొచ్చినాట్టు కనబడుతుంది

కానీ ఈ ఎన్నికల పోటీలో ఉన్న అభ్యర్థి కనీసం 50 లక్షలు పైచిలుకుకార్చు పెట్టె పరిస్థితి ఉండాలి అందుకే ఆయా పార్టీల అధిష్టానం ఖర్చుపెట్టె గుర్రాల వైపే మొగ్గ చూపుతున్నారు అది కాక రెండు గుర్రాలపై పరిగెడుతున్న మోర హనుమాన్లు కు సంజయ్ వర్గం నుండి సీటు రాకుంటే బిఆర్ఎస్ నుండి సీటు మాత్రం కాదు అనిఎవరు అనరు అని రాజకీయ విశ్లేషకులు అనుకు%శీ%టున్నారు మిగతా పార్టీల వారు కూడా ధన ప్రభావం ఉన్న అభ్యర్థికి సీటు ఇవ్వాలని ఆయా పార్టీలు అనుకుంటున్నాయి

ఎదీ ఎమైన అక్టోబర్ 9 నుండి 12 మధ్య నామినేషన్ వేసే వారికి పార్టీలు బి ఫామ్ ఇచ్చినామినేషన్ వేసిన వారికి మాత్రమే పార్టీ టికెట్ అని అనుకోవాలి

ఇక జగిత్యాల జిల్లాలో బిఆర్ఎస్ కార్యకర్తలతో బలంగా ఉన్న జిల్లా నడిపించే నాయకుడు మాజీ కోరుట్ల శాసనసభ్యులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు జిల్లాలో అతని ప్రభావం ఎక్కువగా ఉండకపోవచ్చు కొరుట్లాలో మాత్రం తనయుడు ఎమ్మెల్యేగా ఉన్నారు కాబట్టి కొరుట్లా నియోజకవర్గం లో మాత్రం బిఆర్ఎస్ బలంగా ఉందని చెప్పవచ్చు

# మెదక్ జిల్లాలో పర్యటించిన కేంద్ర బృందం





**మెదక్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 8 ( రిపబ్లిక్ న్యూస్)** మెదక్ జిల్లా లో వరద నష్టం అంచనాకు చేరుకున్న కేంద్రం బృంద్రం సభ్యులు డాక్టర్ కే పొన్ను స్వామివినోద్ కుమార్అభిషేక్ కుమార్%ాం% పింటు కలెక్టర్ కార్యాలయానికి చేరుకున్నారు .వారికి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్,అదనపు కలెక్టర్ నగేష్, మెదక్ ఆర్ డి ఓ రమాదేవి పుష్పగుచ్చంతో స్వాగతం పలికారు.

# సీఎం సహాయ నిధి చెక్కును అందించిన జహిరాబాద్ ఎంపీ సురేష్ షెట్కర్

**సంగారెడ్డి జిల్లా స్టాపర్, అక్టోబర్ 9 ప్రజా రిపబ్లిక్ న్యూస్**

శంకరం పేట్ మండలం మూసాపేట్ గ్రామానికి చెందిన గోసాయిపల్లి సాయమ్మ, భర్త సంగయ్యకు అత్యవసర చికిత్స నిమిత్తం సీఎం సహాయ నిధి నుండి మంజూరు అయిన 2.5 లక్షల రూపాయల చెక్కును ఎంపీ సురేష్ కుమార్ షెట్కర్ రెండవసారి బాధితుడికి అందించారు. అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న పేద, మధ్య తరగతి ప్రజలకు సీఎం సహాయ నిధి ద్వారా ప్రభుత్వం వైద్య ఖర్చులు చెల్లిస్తూ ఆర్థికంగా ఆదుకుంటుందని బుధవారం ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఆత్మ చైర్మన్ జైహింద్ రెడ్డి, అశోక్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



# నేషనల్ హైవే పనులకు బ్రేక్

## బిల్లులు చెల్లించండి సబ్ కాంట్రాక్టర్లు ఆందోళన

## సాన్వాస్ రైల్ టెక్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ కార్యాలయం కు తాళం వేసిన కాంట్రాక్టర్లు







**యాలాల అక్టోబర్ 8 (రిపబ్లిక్ న్యూస్)**
భూత్పూర్ నుండి మనికెళ్ళి వరకు నూతనంగా చేపట్టిన 167 వ జాతీయ రహదారి నిర్మాణ పనులను సబ్ కాంట్రాక్టర్లు అడ్డుకున్నారు. తమకు రావలసిన పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. బుధవారం వికారాబాద్ జిల్లా యాలాల మండలం లక్ష్మీనారాయణ చౌరస్తా లోగలసాన్వాస్ రైల్ టెల్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ కార్యాలయం ముందు సబ్ కాంట్రాక్టర్లు ధర్నాకు దిగి ఆందోళన చేపట్టారు. తమకు రావాల్సిన బిల్లులను వెంటనే చెల్లించాలంటూ నినాదాలు చేస్తూ కార్యాలయంలో ఉన్న అధికారులను బయటికి పంపించి తాళం వేశారు. ఈ సందర్భంగా పలువురు సబ్ కాంట్రాక్టర్లు మాట్లాడుతూ. కోస్గి నుంచి చించోల్లి వరకుజాతీయ రహదారి నిర్మాణాన్ని ప్రధాన కాంట్రాక్టర్ అయినా సాన్వాస్ రైల్ టెల్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ దక్కించుకుందనీ తెలిపారు.. అయితే ఈ పని కోసం సబ్ కాంట్రాక్టర్లు వివిధ విభాగాలలో పనిచేసేందుకు సబ్ కాంట్రాక్టర్లకు అప్పచెప్పింది. దీంతో గత సంవత్సరం నుండి 8 నెలల ఒక్కొక్క కాంట్రాక్టర్లకు సుమారు కోట్లలో బిల్లు చెల్లించవలసి ఉందనీ తెలిపారు. ఈ విషయంపై పలుమార్లు సంబంధిత కాంట్రాక్టర్లకు తెలిపిన బిల్లులు మాత్రం చెల్లించడం లేదని వాపోయారు.దీంతో రావలసిన బిల్లులు సరియైన సమయంలో రాకపోవడంతో పనిచేసే కార్మికులకు సరియైన జీతాలు ఇవ్వడం లేదని అన్నారు. విసిగిపోయిన మేము ఈ కార్యాలయం ముందు ఆందోళన చేయడం తప్పడం లేదని అన్నారు. అనంతరం సంబంధిత కార్యాలయ పిఏ అధికారి హామీ ఇవ్వడంతో రెండు రోజులలో బిల్లులు రాకపోతే పెద్ద ఎత్తున ధర్నా చేస్తామని కాంట్రాక్టర్లు హెచ్చరించారు

# ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో పాముల కలకలం

**పాఠశాల ఆవరణలో రెండు పాములను గుర్తించి, చంపేసిన స్థానికులు**

**పాములకు ఆవాసంగా మారిన అక్కంపల్లి మండల పరిషత్ పాఠశాల**







**యాలాల అక్టోబర్ 8 (రిపబ్లిక్ న్యూస్)**
యాలాల మండలం అక్కంపల్లి ప్రాథమిక పాఠశాలలో బుధవారం పాములు ప్రత్యక్షం కావడంతో ఉపాధ్యాయులు, విద్యార్థులు భయాందోళనలకు గురయ్యారు. గుర్తించిన స్థానికులు రెండు పాములను చంపేశారు. స్కూల్ ప్రధానోపాధ్యాయులు ఉమారాణి, ఉపాధ్యాయులు గోపాల్ తెలిపిన వివరాల ప్రకారం. పాఠశాలలో ఒకటవ తరగతి నుండి ఏడవ తరగతి వరకు 92 మంది విద్యార్థులతో పాఠశాల నడుస్తుంది. నేడు యధావిధిగా తరగతులు జరుగుతున్న సమయంలో ఐదవ తరగతి విద్యార్థులు పాములను చూసి ఉపాధ్యాయులకు సమాచారం అందించారు. ఉపాధ్యాయులు స్థానికుల సహాయంతో మూడు పాము పిల్లలను కొట్టి చంపేశారు. మరో రెండు పాములు తరగతి గదిలోనే రంధ్రంలోకి వెళ్లాయని వారు తెలిపారు. పాఠశాలకు కాంపౌండ్ వాల్ లేకపోవడం మరియు ఐదవ తరగతి గది వర్షానికి ఓ మూల శిథిలావస్థకు చేరింది. పాఠశాల పరిసరాలలో చెట్లు, పిచ్చి మొక్కలు ఏపుగా పెరగడంతో పాములు, తేళ్లు, విషపురుగులకు ఆవాసంగా మారాయని విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు. పాఠశాలకు కాంపౌండ్ వాల్ తోపాటు శిథిలావస్థకు చేరిన తరగతి గది మరమ్మతులు చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. కాంప్లెక్స్ హెడ్మాస్టర్ సుధాకర్ పాఠశాలను సందర్శించి వివరాలు తెలుసుకోవడం జరిగిందని ఎంఈఓ రమేష్ తెలిపారు. ఏవో తో మాట్లాడడం జరిగిందని, ఉదయం పాఠశాలకు వచ్చి కావలసిన మరమతులపై దృష్టి కేంద్రీకరిస్తారని తెలిపారు. అకాల వర్షాలు పడుతున్నందున విద్యార్థులు చాలా జాగ్రత్తగా ఉండాలని, పరిసరాలను ఎల్లప్పుడూ శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.

# పాములపాడు మండలంలోని, డ్రాగన్ ఫ్రూట్, ఆయిల్ ఫామ్, ఇతర పంటలను పరిశీలించిన నంద్యాల జిల్లా ఉద్యాన శాఖ అధికారి యు.నాగరాజు









**పాములపాడు అక్టోబర్ 8 రిపబ్లిక్ న్యూస్:–**
పాములపాడు మండలంలోని, లింగాల, ఎర్రగూడూరు తదితర గ్రామాలలో ఉన్న డ్రాగన్ ఫ్రూట్, ఆయిల్ పామ్ మరియు ఇతర ఉద్యాన పంటలను నంద్యాల జిల్లా ఉద్యాన శాఖ అధికారి–యు.నాగరాజు పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఉద్యాన శాఖ అధికారి–యు.నాగరాజు మాట్లాడుతూ ఆయిల్ పంట ద్వారా మంచి ఆదాయాలను పొందవచ్చునని తెలిపారు. ఉద్యాన శాఖ ద్వారా ఆయిల్ పామ్ పంటకు మొక్కలతో కలిపి 70 వేల దాకా సబ్సిడీ కలదని, డ్రాగన్ ఫ్రూట్ పంటకు హెక్టార్ కు 2.6 లక్షలు సబ్సిడీ ఉందని తెలిపారు. ఉద్యాన పంటలకి డ్రిప్ ఆవశ్యకత ఎంతగానో ఉందని, డ్రిప్ ద్వారా 90% నీరు ఆదా చేయడమే కాక కూలీల ఖర్చు ఎంతో తగ్గుతుందని, మరియు నాణ్యత, దిగుబడి ఎంతగానో పెరుగుతుందన్నారు. ఉద్యాన శాఖ ద్వారా పండ్ల మొక్కలకు, కూరగాయలకు మరియు పూల పంటలకు సబ్సిడీలు ఉన్నాయన్నారు. రైతులకి ప్యాక్ హౌసులు, షేడ్ నెట్ హౌసులు, ఫారం పాండ్లు సబ్సిడీలో అందుబాటులో ఉన్నాయన్నారు. డ్రాగన్ ఫ్రూట్ మరియు ఇతర హైవాల్యూ పంటలను పండించుకునే రైతులకు కోల్డ్ రూములు కట్టించుకోవడానికి సబ్సిడీలో ఉన్నాయన్నారు. ఇవే కాక శాశ్వత పందిళ్లకు కూడా ఎకరాకి లక్ష చొప్పున సబ్సిడీ ఉందని, రైతులు తప్పక ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పంటలని అత్యాధునిక టెక్నాలజీతో పండించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు ఉద్యాన శాఖ అధికారిణి కె.చందన, లింగాల అగ్రికల్చర్ ఎంపీఈఓ సునీత, వివిఏ నందికుంట శేషు, ఎర్రగూడూరు విహెచ్ఏ ముక్తార్ బాష, పతాంజలి కంపెనీ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# పటాన్ చెరు నియోజకవర్గ పరిధిలో పలు శుభకార్యక్రమాలలో నీలం మధు



**సంగారెడ్డి జిల్లా స్టాపర్, అక్టోబర్ 9 ప్రజా రిపబ్లిక్ న్యూస్**తెల్లపూర్ మున్సిపాలిటీ పరిధిలోని కర్ధనూర్ కి చెందిన ఎల్వర్తి మల్లికార్జున్ సోదరి మీనా మరియు అన్వేష్ గార్ల వివాహం పాటీ రమ సంజీవరెడ్డి గార్డెన్స్ లో హాజరై నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేశాను.గడ్డపోతారం మున్సిపాలిటీకి చెందిన ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు బాలు నర్సింలు కూతురు శ్రావణి మరియు సాయి కుమార్ గార్ల నిశ్చితార్థ కార్యక్రమంలో పాల్గొన్నాను.ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని చిట్కుల్ లో తిరుమల తిరుపతి స్వీట్ హౌస్ మరియు శ్రీ బాలాజీ స్వీట్ హౌస్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# తెలంగాణ ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహకు అస్వస్థత!



**సంగారెడ్డి జిల్లా స్టాపర్, అక్టోబర్ 8 ప్రజా రిపబ్లిక్ న్యూస్**
అందోల్ నియోజకవర్గం రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అస్వస్థతకు గురైనట్లు తెలుస్తోంది. వైరల్ ఫీవర్ తో ఆయన బాధపడుతున్నట్లు సమాచారం. ఈ మేరకు నిమ్స్ ఆసుపత్రిలో చేరగా.. వైద్యులు ఆయనకు చికిత్స అందిస్తున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతానికి మంత్రి ఆరోగ్యం నిలకడగా ఉందని వైద్యులు చెప్పినట్లు తెలుస్తోంది.

# మాజీ ఎంపీటీసీని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే మహా రెడ్డి భూపాల్ రెడ్డి






**సంగారెడ్డి జిల్లా స్టాపర్, అక్టోబర్ 9 ప్రజా రిపబ్లిక్ న్యూస్** నారాయణఖేడ్ మండలం పిప్రి గ్రామ మాజీ ఎంపీటీసీ జాదవ్ నారాయణ నాయక్ గారికి ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటికి వచ్చిన విషయం తెలుసుకుని వారి ఇంటికి వెళ్లి వారిని పరామర్శించిన వారి ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్న నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు మాజీ జడ్పీటీసీ లక్ష్మీబాయి రవీందర్ నాయక్ మండల పార్టీ అధ్యక్షులు పరమేష్,మాజీ సర్పంచ్లు వెంకటేశం, సల్మాన్,ప్రసాద్, యువ నాయకులు చింటూ నరేష్ తదితరులు ఉన్నారు.

# మోగిన ఎన్నికల నగారా

## -బిఆర్ఎస్ పార్టీ సైనికుల్లారా సమరానికి సిద్ధం కండి

## - మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి



**సంగారెడ్డి జిల్లా స్టాపర్, అక్టోబర్ 9 ప్రజా రిపబ్లిక్ న్యూస్**
నారాయణఖేడ్ నియోజకవర్గం..స్థానిక సంస్థలు ఎంపీటీసీ జెడ్పీటీసీ ఎన్నికల్లో భాగంగా మన నారాయణఖేడ్ నియోజకవర్గం మొదటి విడతలో రేపటి నుండి ఎన్నికల ప్రక్రియ మొదలుకానుంది గురువారం 09/10/2025 ఉదయం 10:30 గంటల నుండి బిఆర్ఎస్ పార్టీ ఎంపీటీసీ అభ్యర్థులు వారి వారి ఎంపీడీవో కార్యాలయంలో నామినేషన్ పత్రాలను దాఖలు చేయాల్సిందిగా కోరుతున్నాము..నామినేషన్ దాఖలు చేయడానికి చివరి తేదీ 11/10/2025 శనివారం సాయంత్రం 5:30 వరకు.

# విద్యార్థులలో పర్యావరణ చైతన్యానికి ప్రాధాన్యం




**కుప్పం, రిపబ్లిక్ న్యూస్ అక్టోబర్ 8 : కుప్పం మండలం** గరిగచినేపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ హైస్కూల్లో అటవీ శాఖ ఆధ్వర్యంలో వన్యప్రాణి వారోత్సవాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా విద్యార్థుల్లో పర్యావరణ పరిరక్షణ, వన్యప్రాణుల సంరక్షణపై అవగాహన కల్పించే ఉద్దేశంతో వివిధ సాంస్కృతిక, సృజనాత్మక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు డ్రాయింగ్, వ్యాసరచన, ప్రసంగ పోటీలు నిర్వహించగా, వన్యప్రాణి సంరక్షణ ప్రాధాన్యంపై విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఉత్తమంగా ప్రదర్శన చేసిన విద్యార్థులను గుర్తించి బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణంలో విద్యార్థులు చెట్లు నాటడం, మొక్కలు పంపిణీ చేయడం జరిగింది. అటవీ శాఖ అధికారులు మాట్లాడుతూ వన్యప్రాణులు మన జీవవైవిధ్యానికి అంతర్భాగమని, వాటిని సంరక్షించడం ప్రతి పౌరుడి బాధ్యత అని అన్నారు. చెట్లు, వన్యప్రాణులు పరస్పర ఆధారితమైనవని, పర్యావరణ సమతుల్యత కోసం అటవీ సంపదను కాపాడుకోవాలని విద్యార్థులకు సూచించారు. రేంజ్ ఆఫీసర్ జయశంకర్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి చిన్న వయసులోనే ప్రకృతి పట్ల మమకారం పెంచుకోవాలి. ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్కను నాటి దానిని సంరక్షించాలి. అలా చేస్తేనే పచ్చదనంతో నిండిన ఆరోగ్యకరమైన భవిష్యత్ తరాలను నిర్మించగలము" అని అన్నారు. ఈ కార్యక్రమంలో అటవీ శాఖ సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు. కార్యక్రమం ముగింపు సందర్భంగా విద్యార్థులు ప్రకృతే మన ప్రాణం %–% చెట్లు మన జీవనాధారం అంటూ నినాదాలు చేశారు.

